# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక




Visit TFAS Home Page http://www.tfas.net September – October 2007


Telugu Fine Arts Society (TFAS)
c/o, Satya Nemana
32 Orchard Avenue West
Holmdel, NJ 07733


PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick,
NJ 08901

[redacted]

Return Service Requested

# Booming Investments!!

# HYDERABAD PROPERTIES!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors**, promoted by **NRIs from USA**, has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. **Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.**
2. **Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.**
3. **The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.***
4. **Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.**

## Invest in Hyderabad and get Profited !!!

*Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad:** We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

***Correspond:***
**buy_sell@lakshmirealtors.com**

**Lakshmi Realtors**

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar,
Ameerpet, Hyderabad - 73, A.P., India
Tel: 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100,
Farmington Hills, MI - 48334.
Tel: 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

**Our website: www.lakshmirealtors.com**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 24 సంచిక : 4

సెప్టెంబరు - అక్టోబరు 2007



**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
Late Kidambi Raghunath



**Editor:** Murty P. Bhavaraju, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri


## మా మాట

నేను తెలుగు జ్యోతి ఎడిటరు అయి నాలుగు సంవత్సరాలు అవుతోంది. రెండు నెలలకోసారి ఆఫీసు, ఇంటిపనులు ప్రక్కనపెట్టి తెలుగు జ్యోతి పని మొదలుపెడతాం. అప్పటికి శ్యామల - రామకృష్ణరావు దశిక, రాధ కాశీనాధుని, వైదేహి శశిధర్ టైపు చేసి ఈ-మెయిల్ ద్వారా పంపిన రచనలు నాకంప్యూటర్ లో ఉంటాయి. మారచనల inventory తక్కువ. ఇరవై ఏళ్ళ క్రితం, కిడాంబి రఘునాథన్ ఎడిటరుగా ఉన్న రోజుల్లో తెలుగు జ్యోతికి వచ్చినన్ని రచనలు ఇప్పుడు అందటలేదు. ప్రస్తుతం తమరచనల ద్వారా తెలుగు జ్యోతిని పోషిస్తూ, బండి నడిపిస్తున్న రచయితలకు, రచయిత్రులకు మా అనేక కృతజ్ఞతలు. ఇది మీపత్రిక. మీరు, మీపిల్లలు ఏమాత్రం ఆసక్తి ఉన్నా కథలు, గేయాలు, వ్యాసాలు రాసి పంపడానికి ప్రయత్నించండి.

మరో మాట. మీలో ఎవరికన్నా తెలుగు జ్యోతిని ఇంకా ఉన్నత స్థాయికి తేగల అభిలాష ఉంటే ముందుకు రండి. మీసలహాలు అందజేయండి. సంపాదక వర్గంలో చేరండి. లేక సంపాదకులే అవండి! మార్పు ఎప్పుడూ మంచిదే.

ఈసంచికలో TFAS Board of Trustees Election Nomination Form (Page 6) చూడడం మరువకండి. మన దీపావళి కార్యక్రమం నవంబరు 18న - గుర్తుంచుకోండి..

-- భావరాజుమూర్తి

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President | 5 |
| If I Go Back Now | 5 |
| Nomination Form-TFAS Elections | 6 |
| మెఱుపులు -- వేమూరి వేంకట రామనాథం | 9 |
| గీత - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 15 |
| మతిమరపు - శ్యామలాదేవి దశిక | 17 |
| పసిడి వయసులు - చల్లా సత్యవతి | 21 |
| తెలివైనవాడు - రాధిక నోరి | 24 |
| Telugu Learning - Radha Kasinadhuni | 26 |
| కుంతి విలాపము - సాయిలక్ష్మి | 28 |
| నేరేడుచెట్టు - వైదేహి శశిధర్ | 30 |
| ఆరోజులు... సి. ఎస్. రావు | 32 |
| నావెల్లి - భమిడిపాటి కామేశ్వరి | 34 |
| కప్పలు... పావనరాం | 36 |


**ముఖచిత్రం: వినాయకుడు - తురగా చలం**


See page 5 for advertisement donations. The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS.

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com

# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**
**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

## From the President ....

మనసమితి దీపావళిపండుగ సంబరాలు నవంబరు 18న Franklin Middle School లో జరుగుతాయి. సాంప్రదాయ నృత్యాలు సంగీతం తోపాటు, హాస్యరసంతోకూడిన నాటిక/అనుకరణలు సమర్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. వివరాలు మన వెబ్సైట్ ద్వారాను ఈ-మెయిల్ అందచేస్తాము. తరచు వెబ్సైట్ని సందర్శించండి.

స్కూళ్ళ అద్దెలు చాలా పెరుగుతున్నాయి. మన కార్యక్రమాలకి అయ్యే వ్యయం పెరుగుతోంది. వాణిజ్య సంస్థల మద్దత్తు, దాతల విరాళాలు కావాలని మా విన్నపం.

2008-2010 పదవీకాలంలో రానున్న కొత్తకార్యవర్గం ఎన్నికల నిర్వహణకు డా. బండారు రాజారావు గారి ఆధ్వర్యంతో ముగ్గురు సభ్యులతో ఎన్నికల సంఘం నియామకం జరిగింది. వివరాలు ఈ సంచికలో 6వపేజీలో ప్రచురింపబడ్డాయి.

సంక్రాంతి కార్యక్రమవివరాలు డిసెంబరు తెలుగు జ్యోతిలో ప్రకటిస్తాము. ఇదిచిన్నారుల ప్రత్యేకకార్యక్రమం.

శ్రీ రాం కొల్లూరిగారు మళ్ళీ మేరథాన్ (బెర్లిన్) లో పాల్గొని 26 మైళ్ళపైచిలుకు దూరం పూర్తి చేసిన ఘనత సాధించారు. సమితి తరఫున అభినందనలు అందజేస్తున్నాను. ఈయన మనకు స్ఫూర్తిదాయకుడు.

హైదరాబాదులో వికలాంగులకు విద్యాసౌకర్యాలు, పునరావాసం అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ వేగేశ్న ఫౌండేషన్ మనకు పరిచయమే. న్యూజెర్సీలోని హెల్ప్ ఫౌన్డేషన్ కూడా అనాథలూ, నిరాధారులైన బాలబాలికలను ఆదుకొని పలు విధాల సహాయపడుతున్న సంగతి మనకు తెలిసిందే ఈ రెం డు సంస్థలు ఉదారులైనప్రవాస భారతీయులకు విజ్ఞప్తితో కూడిన సంగీత కార్యక్రమాలు నిర్వహించిచనున్నారు. ఈసంస్థలలో మన సభ్యులు క్రియాత్మకంగా పాల్గొనటం ఆర్థికసహాయం చేకూర్చడం చాలా సంతోషదాయకం.

- Ramakrishna Eleswarapu


**Annual Advertisement Rates**

Half page inside: $200 (one issue: $50)
Half page inside ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (one issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: $600
Sponsorship without advertisement:
Full page per year: $200; Full magazine per issue: $600

Thanks for sponsoring full page for a year with a contribution of $200:

- ✓ Radha Narumanchi in honor Carnatic musicians.
- ✓ Vaidehi Sasidhar in memory of her grandmother Chepuru Saraswati Devi.
- ✓ Bharati Bhavaraju in memory of her parents Turaga Ramarao and Lalita.


## If I Go Back Now

**- Dr. S. V. RAMA RAO**

I cannot explain to anyone
the silent anguish,
this painful feeling
of migration from
the country I came from.
If I go back now to settle down,
to the place of my birth,
I may not survive long.
My friends with whom I studied
left for far off lands,
to pursue higher studies
or seeking greener pastures
but never returned.
Some settled down in
far flung States.
Others are no more:
departed to the birthplace of their souls.
Quite a few became ill
at an early age,
crushed
by unshakable poverty
and ever-increasing family burden.
Where I looked
I faced new faces,
none I knew.
Even the street names
I was familiar with
have been replaced.
The house I was born in
is now a gas station.
Even the burial ground
my parents chose
as a final resting place
is no longer theirs
but belongs to
whoever comes next.
I think myself a vagabond,
-- a troubadour-- pleasing every one,
roaming everywhere uninvited --
claiming every place as mine.
Even the country I live in now
-- years and decades --
is not mine.
Whom do I tell
about my pain?
The river born at one place
rushes out to unknown places,
changing course many a time
in its length and breadth,
but never returns
-- even once --
to its place of birth.

# TELUGU FINE ARTS SOCIETY

## Elections for the Board of Trustees for the Term April 2008 - March 2010

Applications are called for the 9 positions of the Board of Trustees of TELUGU FINE ARTS SOCIETY (TFAS), New Jersey, for the term: April 2008 – March 2010. The Board of trustees are the custodians of TFAS. The election process for the Board of Trustees involves two phases:

Phase 1: Election of Board of Trustees for 9 positions by the General Body

Phase 2: Election of the Trustees for various positions: President, Vice President, Secretary, Treasurer, Membership Services, Annual Events, Community Services, IT Services, and Youth Services

- The Nominating Committee will conduct both phases of the election process.

*Requirements and qualifications for Trustees:*

- Any member with Two years of membership in good standing as of November 1, 2007
- Willingness to work for the good of TFAS

**Mail Nominations to:** The Chairman-Nominating Committee, Sri Bandaru V. Raja Rao, 43 Church Lane, East Brunswick, NJ 08816, by December 17, 2007, Email: farmland012@yahoo.com

**Nominating Committee:** Sri Bandaru V. Raja Rao and Sri Sankarrao Polepalle; Dr Satyaveni Rao

## TELUGU FINE ARTS SOCIETY (TFAS), New Jersey

### CANDIDATE NOMINATION FORM FOR BOARD OF TRUSTEES FOR THE TERM APRIL 2008 – MARCH 2010

Please type or print the information:

| | |
|---|---|
| **Name of the Nominee** | Last Name First Name |
| Address: | |
| | |
| | |
| Telephone & E-mail | |
| **Nominated by:** | Last Name First Name |
| Address: | |
| | I have been a member in good standing for 2 years as of November 1, 2007 |
| Telephone & E-mail | |
| Signature & Date: | |
| | |
| **Seconded by:** | Last Name First Name |
| Address: | |
| | I have been a member in good standing for 2 years as of November 1, 2007 |
| Telephone& E-mail | |
| Signature & Date: | |

**I accept the nomination to the TFAS Trustee position. I have been a member in good standing for at least TWO YEARS by November 1, 2007.**

**Signature & Date of the Nominee:**

**Timeline:**

November 5, 2007: Secretary to mail eligible members list to Chairman-Nominating Committee.

December 17, 2007: Nominations due December 31, 2007: Last date for withdrawal

January 15, 2008: Mail ballots to members in good standing at least SIX MONTHS as of November 1, 2007 if elections are needed.

February 4, 2008: Return ballots.

February 25, 2008: Announce election results

March 7, 2008: Election of Office bearers

April 2008: New Trustees take charge at the Ugadi function conducted by the Outgoing Trustees.



# Telugu Fine Arts Society

## తెలుగు కళా సమితి

దీపావళి వేడుకలు

### Cordially invites you to

# DEEPAVALI Celebrations

## On Sunday Nov 18, 2007 1pm to 8pm

## at Franklin Middle School,

## 415 Francis St, Somerset, NJ 08873

**Excellent programs for entertainment and cultural arts**

**Registrations, Lunch and social get-together: 1pm to 2pm**

**Cultural programs include**

**Music, Classical dances**

**Followed by**

**Special Kuchipudi Dance "Mahishasura Mardhini"**

**Donation: Members $12, Non-Members $15, Children (5-10 years) $8**

For more information, please contact

| | | | | | |
|---|---|---|---|---|---|
| Ramakrishna Eleswarapu | 732 390 5776 | Patanjali Kadiyala | 609 919 0680 | Satya Nemana | 732 762 7104 |
| AnanthaSudhaker Uppala | 908 251 5330 | Sunitha Kanumuri | 973 366 0509 | Kumar Utukuri | 973 625 2190 |
| Rohinikumar Vemula | 973 884 1633 | Sudhakar Rayapudi | 973 208 8957 | Prem Nandiwada | 732 683 0827 |

**For more directions & further details please visit TFAS web site http://www.tfas.net**

- From 287 North: Take Exit 10 – Franklin Township, after exiting 287 bear left off the ramp onto Easton Avenue. Follow the signs for "New Brunswick." Continue on Easton Avenue to Franklin Boulevard (8th traffic light). Turn right onto Franklin Boulevard and continue to the traffic light at Hamilton Street. Turn right onto Hamilton Street. Proceed three blocks, make a right onto Francis Street to Franklin M.S.
- From 287 South: Exit 10 – to Easton Avenue exit signs "New Brunswick." Continue on Easton Avenue. Follow the signs for "New Brunswick." Continue on Easton Avenue to Franklin Boulevard (8th traffic light). Turn right onto Franklin Boulevard and continue to the traffic light at Hamilton Street. Turn right onto Hamilton Street. Proceed three blocks, make a right onto Francis Street to Franklin M.S.
- From NJ Turnpike: Exit 9 – Route 18 North. Route 18 North to exit for Easton Avenue. Follow exit signs for Easton Avenue to road along river edge to traffic light. Make a left at the light then proceed to next intersection of Easton Avenue and Franklin Boulevard. Cross over Easton Avenue onto Franklin Boulevard and continue to The traffic light at Hamilton Street. Turn right onto Hamilton Street. Proceed three blocks, make a right onto Francis Street to Franklin M.S.
- From Princeton NJ /Philadelphia PA : Take 206 North to 514 East (Amwell Road) right for approximately 9 miles to Montgomery Area: signs for Franklin M.S. on left.
- From South Brunswick NJ: Take 27 North to Veronica Avenue (on left). Follow Veronica to end and make a right onto 514 (Hamilton Street). Look for signs on the left for Franklin M.S.

## Aravind Doshi, M.D.
(Gujarati & Hindi)

## Aparna Chandrasekaran, M.D.
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

# మెఱపులు : మన విద్యార్థులు, ఉపాధ్యాయులు

- వేమూరి వేంకటరామనాథం, న్యూయార్కు

ఈ వ్యాసం ఇండియాలోని యీనాటి విద్యార్థులను గురించి, ఉపాధ్యాయులను గురించి, విద్యాసంస్థలను గురించి. ఇందులోని విషయాలు చాల దినాలుగా నన్ను బాధిస్తున్నా, ఈ మధ్య ఏప్రిల్ 24, 2007 నాటి "న్యూయార్కు టైమ్సు" పత్రికలోని వ్యాసం ఒకటి నాలో అలజడి కలిగించి యీ వ్యాసానికి పునాదివేసింది. అది వ్రాసినది నికలస్ డి. క్రిస్టాఫ్; దాని శీర్షిక ఇంగ్లీషులో "In its Match with China, India Penalizes It's Own Team" - A 25 పుటలో.

అందులోని ముఖ్య అంశాలు - మనకు చాల వఱకు తెలిసినవే - గమనించుదాం. ఇవి ప్రధానంగా బీహారులోని కావస్ పూర్ గ్రామంలోని పరిస్థితులు.

1. అక్కడ ఒక బడిలో 600 విద్యార్థులున్నారు; కాని ఉపాధ్యాయులు అరుదుగా ప్రత్యక్షమవుతారు - "మిగత చాల ప్రభుత్వ పాఠశాలలో లాగానే."

2. సాధారణంగా బడి మొత్తం మీద ఏ ఒకరిద్దరో ఉపాధ్యాయులు కనబడతారు; విద్యార్థులు నేర్చుకునేది "సున్న!"

3. ప్రభుత్వం ఈ పాఠశాలలకు, ఆరోగ్య సౌకర్యాలకు ధనం వెచ్చిస్తుంది, కాని "ఎవరో అది జేబులో వేసుకుంటారు; పిల్లలకు చదువు కాని, ఆరోగ్యంగాని దక్కదు." ఈ కొటేషన్సు ఆవ్యాసంలో నివి అని గమనించండి.

4. గుజరాత్ లో ఒక గ్రామంలో కూడ, ఈవ్యాసకర్త దర్శించిన ఒక బడిలో పిల్లలు కనబడలేదు, ఎందుకనగా ఉపాధ్యాయులందఱు ఒక నెలపాటు సెలవు తీసుకున్నారు! ఒక 6వ తరగతి విద్యార్థిని తన పేరు కూడ వ్రాయలేక పోయింది - ఇంగ్లీషులో కాదు, గుజరాతీలోనే.

5. ఒక ఆఱవ తరగతి విద్యార్థి ఏమి చెప్పాడంటే; పరీక్షల వేళ ఉపాధ్యాయులు ప్రశ్నల సమాధానాలు బ్లాక్ బోర్డు మీద వ్రాస్తారు; పిల్లలు అవి ఎక్కిస్తారు; ఈవిధంగా ఫలితాలు బాగున్నట్లు అందఱు సంతోసిస్తారు.

6. పైగా చాల మంది పిల్లలు సరియైన తిండి లేక, అనారోగ్యంతో బాధ పడుతూ ఉంటారు; వారి I.Q. దెబ్బ తింటుంది.

7. "ఇండియాలోని పాఠశాలలు తమ విద్యార్థులకు నిక్కమైన విద్యాభ్యసనం చేయగల్గితే తప్ప, దేశంలోని అమూల్యమైన మేధాశక్తి వృధా అవుతుంది." ఈ వాక్యం కూడ అతని వ్యాసం లోనిదే

ఆవ్యాస కర్త తన పరిశీలనకు ఆధారంగా బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలను తీసికొన్నాడు.

ఈవ్యాసం చదువుతున్నప్పుడు నాకొక విషయం జ్ఞాపకం వచ్చింది. మాఊరి దగ్గఱ ఒక ప్రదేశానికి రోటరీ సమావేశానికి నా స్థానిక మిత్రునొకనితో వెళ్ళాను. నా ఉపన్యాసం అయిన పిదప, "ఆ ఊరి పాఠశాలలోని ఉపాధ్యాయులకు వేసవి కాలంలో రెండువారాల పాటు ఒక విద్యాకార్యక్రమం పెడితే బాగుంటుంది, మీకు సమ్మత మయితే మా చంద్రావతీ ఛారిటబుల్ ట్రస్టు తరఫున కొంత పైకం ఏర్పాటు చేయగలను" అని నేను అతిఉత్సాహంతో అన్నాను. ఇంటికి వచ్చిన వెంటనే అనుభవజ్ఞుడైన నా స్థానిక మిత్రుడు అన్నాడు "వద్దండీ, ఆపైకం దుర్వినియోగం అవుతుంది." అని సలహాయిచ్చి, ఆశ్చర్యపడ్డ నాకు ఆయన ఎన్నో స్థానిక పరిస్థితులు, "అలవాట్లు" చెప్పడం మొదలు పెట్టాడు. అది విన్న నాకు మఱింత విచారం వేసింది.

ఆఅమెరికన్స్ వ్రాసిన విమర్శ తో ఈవ్యాసం ఎందుకు మొదలు పెట్టానంటే, మనలో చాల మందికి మనస్సు కష్టపడే విద్యార్థి పరిస్థితులను విదేశస్థుడు కూడ తన సూక్ష్మ విచక్షణలో నొక్కి వక్కాణించాడని పాఠకులకు తెలియజేయ వలెనని; ఈ వ్యాసంలో నేను ప్రసరించ దలచిన దృక్పధానికి నిక్కమైన పరిస్థితి కారణం ఉన్నది అని సూచించటానికి.

దేశం యొక్క భావిసౌభాగ్యం కేవలం పెట్టుబడి, ఇవి తాత్కాలిక ప్రయోజనాలు. వీటిని మించిన మూలసంపద ఒకటి ఉన్నది: ప్రజాబాహుళ్యం యొక్క మేధాశక్తి, దాని సదుపయోగ వాతావరణం. రోజులు గడచిన కొలది నేటి పెద్దలు వృద్ధులై, అదృశ్యులవుతారు. వారి స్థానం తీసికొనేవారు నేడు పిల్లలుగా వారి వారి పాఠశాలలలో విద్యార్జనం చేసేవారు. వారి కెంతగా స్పష్టమైన విద్య ఒంటపట్టితే, వారి భావి ప్రవర్తన, వృత్తి ఫలితం అంత విస్ఫుటం ప్రయోజనవంతంగా ఉంటుంది. వారు చదువులో వెనుక బడితే, వారి ఆర్జన దృష్టి స్వల్పకాలంలో డబ్బు వెనుక వేసికొనటమే తప్ప, నికరంగా దీర్ఘకాలంలో ఫలవంతంగా నిల్వగల స్పష్ట శక్తిగా పరిణమించదు.

దేశం యొక్క అభివృద్ధి ఈ కారణంగా దెబ్బ తింటుంది. అయితే విచిత్రమైన అంశం ఒకటి యీ సందర్భంలో గమనించ వలసియుంది. ఇంత పెద్దదేశంలో - తక్కువ మట్టము పాఠశాలలతో పాటు మంచివి కొన్ని ఉండకపోవు. ఇది మనకు స్పష్టంగా విదితమైనదే. ఇన్ని కోట్ల



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

జనాభా యున్న దేశం లో బాగా చదువుకున్న వారు, మేధాశక్తిని నిర్మలంగా వృద్ధి చేసికొన్నవారు కొందఱు - చాలా మందియే - ఉండకపోరు. వారి కార్యక్రమాల వలన, వ్యాసంగాల వలన, దేశం యొక్క పెట్టుబడి, ఉత్పత్తి, లాభం, ఆర్జన, అభివృద్ధి శాతం వృద్ధి అవుతూనే ఉంటాయి. అయితే రెండు తీవ్ర సమస్యలు బలం చేకూర్చు కుంటూ ఉంటాయి. ఒకటి: ధనసంపద, సంస్థానిర్వహణ శక్తి సంపద, మొదలయిన ప్రయోజక చిహ్నాలు స్ఫుటంగా కల్గిన వర్గం ఒకటి, అవి లోపించిన బహుళసంఖ్యా వర్గం మఱొకటి క్రమంగా దేశంలో పాతుకు పోతాయి. ఇది వాంఛనీయ పరిస్థితి కాదు; సాంఘికంగాను, రాజకీయంగాను అనేకమైన అలజడులకు కారణం అవుతుంది.

రాజకీయనాయకులకీ చిన్న విషయం తెలియనిదికాదు. అయితే వారి దృష్టి తక్షణ ప్రయోజనం మీద ఉంటుంది. ఇది తప్పుకాదు; "నేడు" మనం బ్రదుకనిదే మనకు "రేపు" ఉండదు గదా. అయితే దీర్ఘకాలంలో దేశానికి ముఖ్యమయిన అభివృద్ధికారణాలు మనం మఱిపోరాదు. అవి విద్యాసౌష్ఠవం, ప్రవర్తన సత్శీలం. ఈ రెంటికి మూలాధారం చిన్ననాటి పాఠశాల. (బోర్డు మీదవి చూసివ్రాసి పరీక్షలో ఉత్తీర్ణులయ్యేవారికి విద్య అబ్బదు, శీలం మంచిదిగా రూపు చెందదు.)

రెండవ సమస్య: ప్రపంచంలో అనేక దేశాలున్నాయిగదా. విద్యా విధానాలు, పాఠశాల ప్రయోజనాలు ఫలవంతంగా లేని దేశాలలో మానవతాభివృద్ధి సూచనలు తగ్గు స్థాయిలో ఉంటాయి. యునైటెడ్ నేషన్సు వారు ఏటేట ప్రచురించే "మానవతాభివృద్ధి" నివేదికలలో (human development Reports) అనేక పరిస్థితులను గమనించి, అన్నిటిని మేళవించి కూర్చిన సూచికల సంఖ్యలలో ఇండియాకు సుమారు 126 వ స్థానం (ప్రపంచంలోని దేశాలన్నిటిలో) ఎన్నో ఏండ్లుగా మారకుండా ఉండటం మనం గమనిస్తునే ఉన్నాము. బుద్ధిగల వారు, ధనసంపద, ఆర్థికాభివృద్ధి శాతం చక్కగానే పరిణమిస్తున్న మన దేశంలో మానవతాసౌభాగ్యం - ప్రపంచంలోని దేశాల వరుసలో - ఇంత తక్కువగా ఉన్నదని మన మనస్సులో అశాంతి కల్గుతుంది, నిజమే. అది పైకి జరుగవలె నంటే మౌలికంగా మన విద్యావిధాన సౌష్ఠవం బహు జనసౌభాగ్యకరంగా వృద్ధి చెందాలి. ఈ మార్పు ఒకటి రెండు సంవత్సరాలలో సాధ్యం కాదు. పైగా అలాంటి మార్పులను ప్రతిఘటించే శక్తుల బలం మనం తగ్గు - అంచనా చేయకూడదు, దాని ప్రభావం - ఎన్నో భిన్న కారణాలుగా ఎంత విశాలమో మనం గమనించక తప్పదు. ఫలవంతమైన సంస్కరణ విధానాలు అవలంబించటం మొదలయిన కొన్ని సంవత్సరాలకు గాని శ్రేయస్కరమైన మార్పులు విదితంకావు. అన్ని యేళ్ళ "తంటాలు పడటం" రాజకీయ పరిస్థితులలో అతి కఠినంగాను, వాటికై అఱ్ఱులు చాచటం అవాస్తవికంగాను పరిణమిచవచ్చును. ఈ మార్పులు తొలిదినాలలో ఈ సమస్య ప్రముఖంగా రాజకీయనాయకులను ఎదుర్కొంటుంది, వెనుకంజవేయిస్తుంది.

కాని ఒక మౌలికమైన హెచ్చరిక ఈ సందర్భంలో తెలియపఱచ వలసియుంది. ఎప్పటికైనా, ఏనాటికైనా ప్రజాబాహుళ్యం లో విద్యాప్రమాణాలు, వాటితో లంకె పడ్డ నైతిక ప్రవర్తన ప్రమాణాలు, సన్మార్గంలో నెలకొల్పవలసిన అవసరం ఉంది. అలా చేయటం ఎంత కష్టసాధ్యమనిపిస్తుందో అలా చేయ్యప్రయత్నించక పోవటం అంత పొడిగించబడిన దౌర్భాగ్యంగా పరిణమిస్తుంది. ఏదో ఒక నాడు దేశంలో - అన్ని ప్రక్కలా, అన్ని వర్గాల సందర్భంలోను - చక్కని చదువు సర్వసామాన్యంగా లభింప జేయటం అవసరం. అలాటి ప్రయత్నం తాత్కాలిక కారణాలవల్ల వాయిదావేసిన కొలది, ఆప్రయత్నం సంభవించటమే కష్టసాధ్యమవుతుంది. దాని కెదురుగా ఎగబడే అసాంఘిక శక్తుల బలం అనుదినం పెరుగుతూనే ఉంటుంది. ఎప్పటికప్పుడు ఏదో ఒక చిన్న సంస్కరణ ప్రవేశ పెట్టటం, అది కూడ తక్కువ - మట్టం మీద మక్కువ గలవారు ఎదుర్కొనటంలో, బలహీనం కావటం, చివరకు ఫలితం ప్రశ్నాస్పోరకంగా ఉండటం, తటస్థమవుతుంది.

విద్యారంగంలో స్ఫుటమైన అభివృద్ధి కలుగ వలెనంటే, విద్యార్థుల అలవాట్లు మారాలి - చదువు మీద ఆకాంక్ష పెరిగి, అవసరమైన చదువు లేకుండా ఉత్తీర్ణత గడించే చెడ్డ అలవాట్లు చన్నగిల్లాలి. ఉపాధ్యాయులు తమపైన సంఘం మోపిన బాధ్యతకు అనుగుణంగా విద్యార్థులకు విద్యగఱపాలి. విద్యాసౌష్ఠవంతో తప్ప మఱే యితర మార్గం లోను పరీక్షలలో ఉత్తీర్ణత సాధనం కాకూడదు. ఇందుకు భిన్నంగా ప్రవర్తన అవలంబించే పిల్లలకు ఉపాధ్యాయులకు తగిన శిక్ష సంభవించే పరిస్థితి స్థైర్యంగా యేర్పడాలి. పాఠ్యవిస్తృతిలో మినహాయింపు ఉండరాదు. పరీక్షల విధానంలో ఏవిధమైన లోపాలు ఉండకూడదు. ఈ విధమైన గట్టి నిబంధనలను అతిక్రమించిన వారికి - విద్యార్థులకు, గురువులకు - వారి సాంఘిక పరిస్థితులు లెక్క లేకుండా తగు శిక్ష సంభవించే వాతావరణం వృద్ధి చెందాలి.

ఇన్ని - యివన్నీ - భస్మాసుర వరాల లాంటివనిపిస్తుంది., యీనాటి వాతావరణంలో. కాని యింత స్ఫుటమైన మార్పు మన సాంఘిక జీవనంలో సంభవిస్తే తప్ప, ఇండియాలోని విద్యార్థి - ఉపాధ్యాయ రంగంలో దేశాభివృద్ధికరమైన వాతావరణం ఏర్పడదు. కాని కొన్ని ప్రత్యేక సంస్థలలో విద్య అంతర్జాతీయస్థాయికి ఏమాత్రము





# *Tulip Travel*

**Ph. (973) 457-5450; fax: 908-879-8620; tuliptravel@gmail.com, www.tulipfly.com**

**Please call us and enjoy hassle free holidays to exciting destinations.**

**Crusie Packages, International and Domestic packages**
**to Caribbean, Mexico, Hawaii, Europe, Canada, Australia, New Zealand, China, and USA.**

**Airline, Hotel and Car reservations at all the destinations.**

**Call**

**Anita**

**Please make use of our professional services the next time you are making vacation/travel plans.**

**5 Heath Dr, Chester NJ 07930**

[redacted]

**NJ / NY Properties**

Residential and Commercial

For our Latest Rates Visit:

**www.columbiamtg.com**

**Contact: Anil Agrawal**



Most trusted name in business for 14 years!!

No Surprises at Closing. Guaranteed!!

**(609) 799-5639**

E-mail: loan@columbiamtg.com

5 Brians Way, Princeton Junction, NJ 08550

Licensed Mortgage Banker, NJ Dept. Of Banking & Insurance. Registered Mortgage Broker, NY Dept. of Banking.

తక్కువ కాకుండా ఉంటూనే యుంటుంది. (అలాంటి విద్యార్థులు, చదువు పూర్తి అయిన పిదప, దేశంలో ఎంతవఱకు నిలిచి ఉంటున్నారు, అమెరికా వంటి విదేశాలకు మంచి పదవుల కొఱకు సంపాదనల కొఱకు వెడుతున్నారు, అన్నది వేఱే ప్రశ్న.) అయితే, ప్రభుత్వ రంగంలోను, ప్రభుత్వధనం మీద ఆధారపడి యున్న సంస్థలలోను, విద్యావిధానంలో వలసిన మార్పులు ఎంత త్వరగా రాగలవు అన్నది పెద్ద ప్రశ్న.

ఈవ్యాసం చివర ఒక హెచ్చరిక. ఇండియాలోని పాఠశాలలన్నీ - అన్ని రాష్ట్రాలలోను - ఇలా అధోగతిలో ఉన్నాయని మనం తీర్మానించరాదు. కొన్ని ప్రముఖమైన ఉన్నత - తార్కాణాలు ఉన్నాయి. మొత్తం మీద ప్రభుత్వ పాఠశాలలలో పరిస్థితులు ప్రైవేటు ఇంకొక సూచన. ఏరంగంలోనైనా కొంత తక్కువ స్థితిలో ఉన్న సంస్థలలో కూడ కొందఱు "చిచింద్రీలు" ఇలాంటి విద్యార్థులు ఉంటూనే ఉంటారు. ఇది ప్రకృతిమాత మనకొసగిన అనాదివరం. కాని అలాంటి మెఱుపులు బహుసంఖ్యలలో ఉండవలెనని మనం ఆశిస్తాము కదా, ఆ ఆశయం నెరవేరటానికి మన పాఠశాలల విషయంలో సంస్కరణాత్మకామైన గట్టి దృష్టిని పెంచుకోవాలి. రాజకీయాల ప్రాముఖ్యం నేను చిన్నపఱచనుగాని, దేశం యొక్క భావిసౌభాగ్యం ఇంకా పవిత్రమైనధ్యేయం కనుక, దానికి తలయొగ్గి వలసిన మార్పులు మన విద్యావిధానంలోను, దాని మీద ప్రభుత్వానికి ఉండదగిన నియంత్రణ పద్ధతులలోను సకాలంలో సాధ్యం చేయాలి. విద్యార్జనలోని ఔన్నత్యాన్ని, తత్ఫలితంగా ఉద్యోగప్రాప్తి ఆర్జనావకాశానికి గట్టి లంకె ఉండేట్లు పరిస్థితులు మారాలి. అహ, ఇది చెప్పటం ఎంత సులభం! కాని ఎంత అవసరం! విద్యార్థులతోను, ఉపాధ్యాయులతోను, విద్యాసంస్థలతోను, విద్యాభ్యసనంతోను నాకు దశాబ్దాలుగా గల అనుభవంతో ఈవ్యాసం వ్రాశాను. పాఠశాలలలో కన్న హీనంగా ఉన్నాయని తోస్తుంది. కారణాలు సార్థకంగా సూచించటానికి మఱొక వ్యాసం కావాలిసి యుంటుంది.

మనలో ప్రతి వ్యక్తి - ముఖ్యంగా రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉన్న ప్రతి వ్యక్తి - సరస్వతీమ తల్లిని అనుదినం ఇలా ప్రార్థించాలి:

శా. "తల్లీ, నిన్ను దలంచి సంస్కరణచేతన్ బూనితిన్, నీవునా
యుల్లం బందున నిల్పి జృంభణముగా నుక్తుల్ సుశబ్దంబు శో
భిల్లం జేయుము........ "

ఆమె ఎక్కడ ఉందో, మన మొఱ వింటే, మనకు అదృష్టం ఉంటే, ఏనాటికయినా మన కోరిక ఫలించక పోదు.


# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla espanol, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**



## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

# గీత -పాలనాదక్షత -2

- యేలూరిపాటి ఆంజనేయశర్మ

సరే. సంజయుడు చూసింది చూసినట్లు ప్రత్యక్షవ్యాఖ్యానం చేస్తున్నాడు. వింటున్నాడు ధ్రుతరాష్ట్రుడు. అక్కడ-

పాండవుల సైన్యాన్ని చూసిన దుర్యోధనుడు ద్రోణుని సమీపించి ఇలా అన్నాడు, "ఆచార్యా, ధ్రుష్టద్యుమ్నుడు వ్యూహం పన్నిన పాండవుల సైన్యాన్ని చూడండి. ఈ సైన్యంలో శూరులు, ధనుర్విద్యానిపుణులు, యుద్ధంలో భీమార్జునులతో సమానులు, సాత్యకి, విరాటుడు, ద్రుపదుడు, ధ్రుష్టకేతువు, చేకితానుడు, కాశీరాజు, పురుజిత్, కుంతిభోజుడు, శైబ్యుడు, యుధమన్యుడు, ఉత్తమౌజుడు, అభిమన్యుడు, ఉపపాండవులు ఉన్నారు. వీరంతా మహారధులే.

ఇక మన సైన్యాన్ని గురించి చెబుతాను. మీరు, భీష్ముడు, కర్ణుడు, క్రుపాచార్యుడు, అశ్వత్థామ, వికర్ణుడు, సౌమదత్తి--- ఇంకా చాలామంది ఉన్నారు.

"అన్యేచ బహతశ్శూరాః, మదర్థేత్యక్త జీవితాః
నానా శస్త్ర ప్రహరణాః సర్వేయుద్ధవిశారదాః"

(ఇంకా అనేకమంది శూరులు నాకోసం జీవితాలపై ఆశ వదలి నానా శస్త్ర నిపుణులై యుద్ధవిశారధులై ఉన్నారు.)

ఈ శ్లోకంలో "మదర్థే" (నాకోసం) "త్యక్తజీవితాః" (జీవితాన్ని వదలినవారు-వదలటానికి సిద్ధంగాఉన్నవారు) అనే రెండు మాటలు ఆలోచించదగ్గవి.

మదర్థే- ను పరిశీలిస్తే, పదకొండు అక్షౌహిణీలను తనపక్కనుంచుకొన్న దుర్యోధనుడు వారికే స్ఫూర్తినిచ్చి తనపక్కన నిలిపాడన్నది చూడాలి. కేవలం "తనకోసం". అంత సైన్యానికి స్ఫూర్తి కేంద్రం 'తాను'. కేవలం తనే. అది, అధికారంలో ఉండటంవల్లనో, ధనబహుమానాదులిచ్చో, రాజకీయచతురతతోనో ఎలా సాధించాడనేది వేరే సంగతి.

మొత్తం మీద చూస్తే, ఒకవేళ మొదటి రోజు యుద్ధంలోనే 'తాను' గనుక కనుమరుగైతే, వారు ఇంకెవరికోసం పోరాడాలి? సమాధానం లేదు. అటువైపు చూస్తే, శ్రీ కృష్ణుడు అర్జునుని ధర్మం కోసం పోరాడమంటున్నాడు. ఒకవేళ మొదటి రోజు ధర్మజునికేమైనా అయితే, యుద్ధం మాత్రం ఆగదు. ధర్మం కోసం- అది సాధింపబడేవరకు కొనసాగుతూనే వుంటుంది. అది ధర్మయుద్ధం.

సారాంశం ఏమంటే, సాధించదల్చుకొన్న లక్ష్యానికి కేంద్రబిందువు పరిమితం కాకూడదు. ఉజ్వలము, ఉదాత్తము అయినప్పుడే నిరంతర స్ఫూర్తిదాయకమౌతుంది. అందుచేత నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకోదల్చుకొన్న వ్యక్తి సీమితం కాని "స్ఫూర్తికేంద్రాన్ని" ఉజ్వలంగా సమాజం ముందు ఉంచగలగాలి. అపుడే తన అనుచరులు, సహచరులు అంతా ఆ స్ఫూర్తికై పని చేస్తారు, పోరాడతారు, సాధిస్తారు.

'త్యక్తజీవితాః' అన్న పదాన్ని చూస్తే, జీవితాన్ని త్యాగం చేయటం అనేది ఆదర్శంలా అనిపించినా, అవశ్యాచరణీయమేం కాదు. విజిగీషుప్రవృత్తిని పెంచే నాయకుడు, విజయాన్ని సాధించగల్గుతాడు తప్ప ప్రాణత్యాగాన్ని ఆదర్శంగా నూరిపోసే నాయకుడు ఫలితాన్ని పొందలేడు. పొందినా, అది ప్రాణత్యాగమే కావచ్చు. అదే జరిగిందికదా!

భీష్మరక్షితమైన మన సైన్యం అపారం. భీమరక్షితమైన పాండవసైన్యం పరిమితం.

ఇక్కడ కూడ ధుర్యోధనుడు తలలు లెక్కబెట్టుకున్నాడు తప్ప గుండెలు చూడలేదు. తుపాకుల సంఖ్య చూసి మురిసిపోయాడే తప్ప తుపాకిని పేల్చే గుండె సంగతి ఆలోచించలేదు. కనుకనే తమది అపారమైన సైన్యంగాను, పాండవులది పరిమితం గాను భావిచాడు.

నాయకుడు ఆలోచించవలసింది తన అనుచరగణం సంఖ్యను గూర్చిగాదు, వారి సామర్ధ్యాన్ని గురించి. రాశిని గూర్చి కాదు, వాసుని గూర్చి. పరిమిత సైన్యానికే విజయం దక్కిందనేది మనకు తెలుసు. పైగా దుర్యోధనుడు శత్రు సైన్యాన్ని భీమ రక్షింతంగా తలచాడు. అతని గుబులంతా భీముడి పైనే. రాజు కావలిసిన ధర్మజుడుండగా, సేనానాయకుడు ధ్రుష్టద్యుమ్నుడుండగా, సవ్యసాచి ధనంజడుండగా, అన్నిటికీ మించి శ్రీ కృష్ణుడుండగా, వారందర్నీ కాదని భీముడిని గుర్తించాడంటే, అతని భయమంతా భీమునిపైనే. అది పిరికివాడి లక్షణమే తప్ప నాయకుడి లక్షణం కాదు.

అందుకే సుయోధనుడు గొప్ప నాయకుడు కాలేకపోయాడు.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

# మతిమరపు

శ్యామలాదేవి దశిక, No. Brunswick, New Jersey




ఏమిటీ ఏదో ఆలోచిస్తూ దోవ తప్పారా?

ఇంటికి రావడానికి ఆలస్యం అవుతుందా?

నేను పక్కన లేకపోతే ఇంతే. మీకు రానురాను మతిమరపు ఎక్కువైపోతున్నది. మీబుర్ర మీ కంట్రోల్లో వుండదు కదా! నేను మీతో మాట్లాడుతూనే వుంటాను, మీపాటికి మీరు మీ ఆలోచనల్లో ఉంటారు. అయినా అంతలేసి ఆలోచన్లు ఏం వుంటాయట?

ఎప్పుడూ అలా ఆలోచిస్తూ వుంటే బుర్ర వేడెక్కిపోదుటండీ?

పోనీ మీఆలోచనల్లో నేనూ, పిల్లలూ వుంటామా అంటే అదీలేదూ. వెర్రివెర్రి ఆలోచనల్తో టైమంతా వృధా చేస్తుంటారు.

ఇంట్లో సోఫాలో కూర్చుని పరధ్యాసలో పడితే ఫరవాలేదు గానీ, ఇలా రోడ్డెక్కి కార్లు నడుపుతూ పరధ్యాసలో పడితే ప్రమాదం కాదుటండీ? అందుకే మీరు ఒక్కరే బయటకు వెళ్ళారంటే భయం నాకు. అలా అని, తోకలా అస్తమానం మీవెంటే ఉండాలంటే నాకు ఎలా కుదురుతుందీ?

ఇంటినీ, పిల్లల్నీ ఎవరు పట్టించుకుంటారుట?

ఈ సంసారం అంతా నామీద పడేసి, చీకూ-చింతా లేకుండా మీపాటికి మీరు మీ ప్రపంచంలో విహరిస్తూ వుంటారు!

పరధ్యాస-మతిమరపు మగాళ్ళకు ముసలి వయస్సులో వస్తుందనుకునేదాన్ని చిన్నప్పుడు మా తాతయ్యను చూసి. అది తప్పని మిమ్మల్ని చూసిం తర్వాత తెలుసుకున్నాను! మన పెళ్ళికి ముందు నన్ను చూడ్డానికి వచ్చిన మిమ్మల్ని "నీ పేరేమిటీ" అని మా మామయ్య అడిగితే చూపులన్నీ నామీదే వున్న మీరు "శ్రీ లక్ష్మి" అని చెప్పారు! పెళ్ళిలో పేరు చెప్పమంటే "సత్యన్నారాయణ" అని చెప్పారు!

అసలు ఈ మతిమరపు మీకే కాదు మిమ్మల్ని సృష్టించిన ఆ బ్రహ్మదేముడిక్కూడా వుంది! మీ మగాళ్ళను సృష్టిస్తూ ఆయన పరధ్యాసలో పడి మీకు జ్ఞాపకశక్తిని ఇవ్వడం మర్చిపోయాడు! వెంటనే సరస్వతీ దేవి గుర్తు చేస్తే చేసిన తప్పును దిద్దుకోటానికి ఆడవాళ్ళను సృష్టించి మీ జ్ఞాపకశక్తినికూడా మామొహాన రాసి, ఈ మతిమరపు మగాళ్ళను పెళ్ళి చేసుకొని మీ పాట్లు మీరు పడండన్నాడు!

మొదటసారిగా ఈ దేశం వచ్చిన నన్ను ఎయిర్‌పోర్ట్ నుంచి ఇంటికి తీసుకెళ్తూ దోవతప్పారు. తీరా ఇంటికి చేరుకున్నాక నన్ను వాకిట్లో నిలేసి డూప్లికేట్ కీ కోసం బిల్డింగు మేనేజరు దగ్గరకు పరిగెత్తారు గుర్తుందా?! ఆఫీసుకు లేటు అయిపోయిందీ అంటూ హడావిడిగా బయలుదేరుతారు. కారు దగ్గరకు వెళ్ళి తాళాలకోసం తడుముకుంటారు. కావాల్సినప్పుడు కళ్ళజోడు కనిపించదు. మీ పర్సు ఏ పాంటు జేబులోనో పెట్టేసి మర్చిపోతారు. అవసరమైన (ఆఫీసు) పేపర్లు ఎక్కడో పెట్టుకొని ఇంట్లో వెతుక్కుంటారు. చెకప్పుకు డాక్టరు దగ్గరకు వెళ్ళి మీ అనారోగ్యం సంగతి చెప్పడం మర్చిపోతారు. ఏమన్నా అంటే

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- Affordable Quality Dental Care For Entire Family
- Special Courtesy For Patients Without Insurance
- Gentle Care for Sensitive Patients
- Personalized Care for All Ages
- Most Insurance Plans Accepted
- Senior Citizens Discount

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

## 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

THIS PAGE IS SPONSORED BY PROGRESSIVE REALTY PARTNERSHIP

**PROGRESSIVE REALTY PARTNERSHIP**

**Dr. H. S. Gopalaswamy**
33 King Arthur Ct., New City, NY 10956
Phone: (845) 708-0011

**Mr. Venkaiah Dama**
143-02 45th Ave. Flushing, NY 11355
Phone: (718) 886-1034

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

ఆయన అడగలేదూ అంటారు. ఎరక్కపోయి మిమ్మల్ని బజారు పంపిస్తే చెప్పిన వస్తువు ఒక్కటీ పట్టుకురారు. ఉప్పు తెమ్మంటే పప్పు తెస్తారు. బ్రెడ్డు తెమ్మంటే బట్టరు తెస్తారు. రాసిచ్చాను కదండీ అంటే చీటీ ఎక్కడో పోయిందంటారు. షాపు వాళ్ళు ఇచ్చే రిసీట్లు ఎక్కడో పెట్టి మర్చిపోతారు. ఫలానా వాళ్ళింటికి ఫలానా రోజు వెళ్ళాలండీ అంటే అప్పుడు మాత్రం బసవన్నల్లే తలూపుతారు. ఆ తర్వాత నాకెప్పుడు చెప్పావూ అంటూ నన్నే నిలేస్తారు.

మీకు ఉద్యోగ వ్యవహారాలు, ఊళ్ళో వ్యవహారాల మీద ఉన్న ధ్యాస ఇంట్లో వాళ్ళ మీద వుండదు. ఇంటి సంగతులు ఏవీ మీకు పట్టవు కదా! పిల్లలు స్కూల్లో వున్నప్పుడు వాళ్ళు సరిగ్గా ఏ క్లాసులు చదువుతున్నారో కూడా మీకు గుర్తుండేది కాదు. పిల్లల టీచెర్లవరో తెలీదు, వాళ్ళ ఫ్రెండ్స్ ఎవరో తెలీదు. బయటవాళ్ళంటే గుర్తుండదు, అలా అని అయిన వాళ్ళయినా మీ బుర్రలో వుంటారా అంటే అదీ లేదూ. ఫోనుకు చెయ్యి అడ్డంపెట్టి, వాడి పేరేమిటీ? దీనికి పిల్లలెంతమందీ? మా చెల్లెలు మొగుడి పేరేమిటీ? అంటూ అడిగేసి పబ్బం గడుపుతారు!

మీకు ఇష్టం లేని  పనులు, కష్టమైన పనులు చెయ్యకుండా తప్పించుకోడానికి సులువైన మార్గం "మతిమరపు". అన్నింటికీ గుర్తు లేదూ, మర్చిపోయాను అంటూ హోల్ సేల్ లో చెప్పే మీకు, ఆఫీస్ నుంచి ఫోన్ వస్తే మాత్రం ఎక్కడలేని జ్ఞాపకశక్తి ఠక్కున లేచి కూర్చుంటుంది! ఆఫీసులో ఎవడన్నా నా బోటివాడు కాస్త తప్పు చేస్తే చాలు, యూస్‌లెస్ ఫెలోస్ దె షుడ్ రిమెంబర్ దీజ్ థింగ్స్  అంటూ ఇంతెత్తున మండి పడ్తారు!

ఆఫీసుకెళ్ళారంటే ఇల్లు గుర్తుండదు. పనిలో పడ్డారంటే మీ ఆకలి సంగతే మీకు తెలీదు. అలిసిపోయి ఇంటికి వచ్చి సోఫాలో అక్కడే చిన్నపిల్లాడల్లే నిద్ర పోతారు! మన పెళ్ళైనప్పటినుంచి అనుక్షణం మిమ్మల్ని చూసుకోవడంతోటే సరిపోతుంది నాకు. రేపు నేను లేనప్పుడు ఎలా బతుకుతారో ఏమో. . . . .

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation**

**Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance**

**High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

# పసివయసులు - పసిడిమనసులు

- చల్లా సత్యవతి, మాటవాన్

ధనుర్మాసం ప్రారంభమైనది. కాకినాడ ఊరువూరంతా పండుగ అందాలతో కళకళలాడుతోంది. అక్కడ పెద్దపెద్ద పట్నాల పోకడలు అంతగా వ్యాపించలేదు. 1990 నాటికి అపార్టుమెంట్లు కూడా ఎక్కువగా లేవు. సుమారు వేయి గజాల స్థలాలలో పూర్వపు ఇళ్ళు కనిపిస్తూనే వుంటాయి. ఇళ్ళకు ముందు వైపు మందార, ఎర్రగన్నేరు, దేవకాంచనం వంటి పూల చెట్లు ఏపుగా పెరిగి వచ్చేపోయేవారిని ఆకర్షిస్తూంటాయి. పెరట్లో మాత్రం దాదాపు అందరి ఇళ్ళలోను తప్పనిసరిగా పెంచుకునేవారు. వేపచెట్టు గాలి ఆరోగ్యకరం అంటూ చాలామంది వేసేవారు. ఏడాదికొకసారి వచ్చే ఉగాది ముందు రోజు ఆ చెట్లకు ఎంత గిరాకీయో! ఎంతోమంది పిల్లలు వేపపూవు కోసం వచ్చేవారు. ఆ పూత సీజన్లో చెట్టుకింద శుభ్రం చేసి, పాత దుప్పట్లను పరచి వేపపూతను సేకరించి జాగ్రత్తగా ఎండబెట్టి దాచేది మా అమ్మమ్మ.

అమెరికాలో పుట్టిపెరిగిన మా మనుమలు కొబ్బరి చెట్లను చూసి ఎంతో అబ్బురపడతారు. వాళ్ళు ఇండియా వచ్చినప్పుడల్లా కొబ్బరికాయలు దించే కార్యక్రమం ఉంటుంది. వాడుకగా వచ్చే అప్పలస్వామి ఎత్తైన చెట్టెక్కి, ఉపాయంగా కోసి, క్రిందకు పడవేయడం వింతగా చప్పట్లు కొడుతూ చూస్తారు. మా మనుమడు రఘురాం అన్నాడొకసారి "అంత ధైర్యంగా, ఎంతో రిస్కు తీసుకొని మనకి కోసి పెడ్తున్నాడు కదా! అంత తక్కువ డబ్బేమిటి? వన్ థౌసండ్ రుపీస్ ఇద్దాం తాతయ్యా. ఎంత? ఓన్లీ ట్వెంటీ ఫైవ్ డాలర్సే కదా!" అప్పటికప్పుడు లెక్క వేసేశాడు!

గాంధీనగరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం నెల రోజులూ తెల్లవారకముందే సందడి ప్రారంభమవుతుంది. ముందుగా సుప్రభాతం. తర్వాత శ్రీ విష్ణు సహస్రపారాయణ జరుగుతుంది. మన తమిళ సోదరులు, వైష్ణవులు అతి పవిత్రంగా భావించే "తిరుప్పావై" ముప్పది పాశురాలు గానం చేస్తారు. గర్భగుడికెదురుగా హారతి పళ్ళాలతో నిలబడి కన్యకలు కూడ గొంతు కలిపి శ్రావ్యంగా పాడే దృశ్యం ఒకసారి చూస్తే తన్మయులమై మరచిపోలేము.

కాకినాడ కథ ముగించి మైథిలి కథలోకి వద్దాము.

ఆనాడు భోగి పండుగ. పండుగ కళంతా మైథిలీ వాళ్ళింట్లోనే వున్నట్లుంది. పిల్లలిద్దరూ మామిడితోరణాలపై వ్రేలాడదీయటానికి బంతిపూలదండలు గుచ్చుతున్నారు. క్రిందటివారమే గదులన్నీ రంగవల్లులతో తీర్చిదిద్దారు. మైథిలి సన్నని గులాబీ రంగు జరీ చీరపై శాలువా కప్పుకుని ఇంటి ముందున్న పూలను చూడటాన్కి వెళ్ళింది. రెండువైపులా వరుసలో నున్న కుండీలలోని పసుపు, తెలుపు చామంతులు, ఎర్రగులాబీలు తలలూపుతు ఆమెను పలుకరించాయి. వాట్లను మురిపెంగా చూసుకుంటూ పెరట్లోకి దారి తీసింది. మంచుతో తడిసిన ముద్దమందారాలు, సువర్ణగన్నేరు, నందివర్ధనాలతో పూలసజ్జ నింపుకున్నది. దూరంగానున్న రంగురంగుల డిశెంబరు పూలు, కాగడామల్లెలు కూడ కోసి మాల కట్టే ప్రయత్నంలో వుండగా ఔట్ హౌస్ నుండి పనిమనిషి కూతురు మల్లి పెద్ద ఏడుపు, అంతకన్నా పెద్ద గొంతుతో తల్లి తిట్లు వినబడ్డాయి. మైథిలికి శ్రావ్యమైన పాటలో అపస్వరంగా తోచింది. ఎక్కడిపూలక్కడే వుంచి, తిన్నగా వెళ్ళి పనిమనిషి తలుపు తోసింది. "అయ్యో, మీరొచ్చారేంటి అమ్మగారూ! ప్రొద్దున్నే ఈ ముదనష్టపు పిల్ల ఏడుపుతో ఆలీశం అయిపోయిందమ్మా ఇప్పుడే వచ్చేస్తున్నాను. మీరు పదండమ్మా" అంటూ రమణమ్మ హడావిడి పడసాగింది.

"అది సరేలే కాని, మల్లి అంతగా ఏడుస్తోందెందుకు? అయినా పండుగ పూట నువ్వు దాన్ని తిట్టడం మాత్రం ఏమన్నా బాగుందా? అసలేమైంది?"

"ఈ పిల్లకు బుద్ధుందా అమ్మా" కాసేపు తటపటాయించి, "మన హరిణమ్మ కట్టుకున్న లాంటి పావడా కావాలంట! నేనెలా తేగలనో మీరే చెప్పండమ్మా. అక్కడకీ పండుగ రోజు కదా అని కిందటేడు మీరిచ్చిన పువ్వుల లంగా యిచ్చానమ్మా. పనికి రాదంట. అందుకే ఏడుపు . . . . మా గొడవలన్నీ మీకెందుకమ్మా. వాళ్ల నాన్నొచ్చి నాలుగు తగిలిస్తే కాని అది ఊరుకోదు." అని తనలో తనే గొణుక్కొంటూ పనికి బయలుదేరింది. మైథిలి మనస్సు మల్లిపై జాలితో నిండిపోయింది. ఆ పిల్లను ప్రేమగా దగ్గరకు తీసుకొని, ఓదార్చి ఓ అరటిపండు చేతిలో పెట్టాక గప్ చుప్ అయిపోయింది. చిన్న పిల్లలెంత అల్పసంతోషులో కదా అనిపించింది. మాల కట్టాలని తెచ్చిన పూలు పళ్ళెంలో అలాగే వాడిపోయాయి. అభిరామ్ గ్రహించి "ఏమిటి అంత పరధ్యానంగా వున్నావు? ప్రొద్దుటినుంచి ఏదో ఆలోచిస్తున్నావు. నాకు చెప్పొచ్చు కదా!" అంటే "అబ్బే ఏంలేదు. మన భోజనాల టైమైంది." అనుకుంటూ లేచింది.

పాయసం గిన్నె బల్లపై పెట్టడం మరిచిపోయింది. ఆమె భర్త లోనికెళ్ళి చిన్నచిన్న గిన్నెల్లో పాయసం పోసి బల్లపైనుంచాడు. తెచ్చిపెట్టుకున్న నవ్వులతో భోజనాలు పూర్తిచేసారు. పిల్లలు మాత్రం వాదించుకుంటూ, దెబ్బలాడుకుంటూ గిన్నెలు ఖాళీ చేసారు. వాతావరణంలో ఉల్లాసం పుట్టించాలనే ఉద్దేశంతో "పిల్లలూ త్వరగా బట్టలు మార్చుకోండి. మీ అత్తయ్య ఇంటికి వెళ్దాం" అనగానే హరిణీ, సాగరి "భలే భలే ! అత్తయ్య ఇంట్లో చిన్న పాపాయుందిగా. ఎంత ముద్దుగా వుంటుందో కదే! దానితో ఎంచక్కా ఆడుకోవచ్చు. మన

పప్పీనికూడా తీసికెళ్దామా?" అంటూ తల్లి దగ్గరకు పరిగెట్టారు భోజనాలు పూర్తవగానే.

విశ్రాంతి తీసుకుందామని మంచం చేరిన మైథిలి మనసుకు అసలు విశ్రాంతి లభించలేదు. దీనమైన మల్లి చూపులు మరిచి పోలేక పోతోంది. ఎందుకంటే తన బాల్యంలో కూడా అలాంటి పరిస్థితులుండేవి. తననెంతో ముద్దుగా చూసే తండ్రి నిస్సహాయత. రాత్రింబవళ్ళు తల్లి కష్టం చేయడం. అజ్ఞానంతో మంచి బట్టలకోసం తన పేచీలు. తల్లి ఎంతో ఓర్పుతో సముదాయించడం అన్నీ సినిమా రీళ్ళులాగ తన ముందుకు వచ్చాయి. చాలా సంఘటనలు అంతగా గుర్తు లేవు గాని, లలిత పుట్టిన రోజు పార్టీ మాత్రం ఇప్పటికీ మరచిపోలేకపోతొంది. లలితకి వాళ్ళ తాతగారిచ్చిన ముత్యాలగొలుసు ఎంత బాగుందో! దాని ఖరీదు వెయ్యి రూపాయలట. పార్టీ అయిన తరువాత పిల్లలంతా రకరకాల ఆటలు ఆడుకున్నారు. మైథిలి మాత్రం ఆ గొలుసును వదలలేక అందరూ వెళ్ళిపోయాక తన మెడలో వేసుకుని అద్దంలో చూసుకొని మురిసిపోయింది. నా పుట్టిన రోజుకు నాకు కూడా ఇలాంటిది కొనమని నాన్ననడుగుతాను. నాన్నకి నేనంటే ఎంతో ఇష్టం కదా. తప్పకుండా కొంటారనుకొని తృప్తి పడి ఇంటికి వచ్చేసింది. మెల్లగా తండ్రి వద్దకు చేరి, "ఎలాగైనా సరే అలాంటిదే కావాలి నాన్నా. ఎప్పుడు కొంటావు?" అంటూ మారాము ప్రారంభించింది. శివరాం కాస్త పరిహాసంగా "నేనెందుకు కొనాలమ్మా! పెళ్ళినాడు పెళ్ళికొడుకే కొంటాడులే!" నవ్వుతూ మాటల్లోకి దింప ప్రయత్నించాడు. పాపం అంతకంటే అతడేమీ చేయలేడు. పది నెలల క్రితం ఒక యాక్సిడెంటులో కుడికాలు బాగా దెబ్బతిన్నది. ఆపరేషను జరిగినా పూర్తిగా నయమవలేదు. రెండు నెలల తర్వాత కర్ర సహాయంతో ఇంట్లో మాత్రం తిరగగల్గుతున్నాడు. ఆఫీసుకు వెళ్ళే పరిస్థితి లేదు. పదిమంది పిల్లలకు ట్యూషన్ చెప్పి, కొంతైనా ఆదాయం సంపాదించగల్గుతున్నాడు. అర్థంచేసుకున్న భవానీ ఒక కుట్టు మిషన్ కొనుక్కొని ఇరుగుపొరుగులకు బట్టలు కుట్టడం ప్రారంభించింది. కూతురికి మాత్రం ఏమాత్రం లోటు తెలియకుండా పెంచుతున్నారు. తల్లి పెట్టె అడుగున దాచిన ముత్యాలదండ తెచ్చి "ఎంత కొత్తగా వుందో చూడు. మెరిసిపోతొంది" అని బతిమాలుకున్నకొద్దీ మరీ కోపం వచ్చి గొలుసును విసిరేసింది. తల్లికి ఓర్పు నశించి "గొలుసూ లేదు. ఏమీ లేదు." అనేసి తన పనిలోకి వెళ్ళిపోయింది. ఉక్రోషంతో తాను అన్నం తినకుండానే నిద్రపోయింది. అంతా తలచుకొంటే చాలా బాధ కలిగింది. లేచి మంచినీళ్ళు త్రాగి పత్రిక చేతిలోకి తీసుకుని, అరగంట చదివాక కాస్త తేరుకున్నట్లయింది. మళ్ళీ కాసేపటికి ఎనిమిదేళ్ళ మైథిలి కళ్ళముందుకొచ్చింది.

స్కూల్లో టీచరు గత పరీక్షలలోని మార్కులు చెప్పారు. గంట కొట్టగానే ఝుక్‌ఝుక్ అంటూ రైలు లాగ పరుగెత్తుకుంటూ పది నిముషాలలో యిల్లు చేరింది. ఆ పిల్లకసలు నడక అలవాటు లేదు. తల్లి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ముఖమీద పడుతున్న జుట్టు సవరించి "అంత పరుగెందుకే తల్లీ! కాస్త మెల్లగా రావచ్చును కదా! ఇంతకీ ఏమిటి విశేషాలు. అంత ఉషారుగ వున్నావు".

"అమ్మా ఈ రోజు మా స్వర్ణ టీచరు నన్నెంత మెచ్చుకున్నారో తెలుసా? లెక్కల్లో నాకు తొంభై మార్కులు వచ్చాయి. ఆ లలితకు ఎనభై ఆరే! నేనే ఫస్టు. ఇంకా ఇంగ్లీషు, సైన్సు లో కూడా నాదే ఫస్టు మార్కు. నాకే పెన్ను బహుమతి కూడా ఇచ్చారు." ఉత్సా హంగా చెప్పుకుపోతున్న కూతుర్ని ప్రేమగా ఒళ్ళో కూర్చోపెట్టుకొని "నా చిట్టి తల్లికి కాక ఎవరికొస్తాయి ఫస్టుమార్కులు? శ్రద్ధగా చదువుకుని స్కూలు ఫస్టు తెచ్చుకోవాలి మరి. చక్కగా కాలేజీ చదువులు చదివి పేద్ద ఆఫీసరమ్మవవుతావు. మనం ఇంకా పేద్ద ఇంట్లో వుంటాము. అపుడు నీకు ఇద్దరో ముగ్గురో పిల్లలుంటారు. నీలాగ అల్లరి చేస్తే మాత్రం దెబ్బలు పడతాయి. చూసుకో మరి!" ఆట పట్టిస్తున్న తండ్రి మాటలకు నవ్వాపుకుంటూ హోంవర్క్ చేసుకోవడానికి వెళ్ళిపోయింది.

ఆనాడు చిన్నారి మైథిలి కోరికలెన్నో తీరేవి కావు. కాని ఈనాడు తాను మల్లివంటి పసివారి కోరికలను, అన్నీ కాకపోయినా, కొన్నైనా తీర్చగలిగే స్థితిలో వుంది. చటుక్కున మైథిలి ఆలోచనలను కట్టిపెట్టి వర్తమానంలోనికి వచ్చింది. వెంటనే మంచం నుండి లేచి ముఖం కడుక్కొని బట్టలు మార్చుకుని బజారుకు బయలుదేరింది. మల్లి కోసం ఒక మంచి పట్టు పరికిణి, జాకెట్టు తీసుకుని, తిన్నగా రమణమ్మ ఇంట్లోకి వెళ్ళింది. పక్క బట్టలు మడత పెడ్తున్న మల్లి దగ్గరకు వెళ్ళి దాని చేతిలో బట్టల పాకెట్టు పెట్టి "ఏం తెచ్చానో చూసుకో మల్లీ".

కాస్సేపు తెల్లబోయిన ఆ పిల్ల పట్టు పరికిణీ చూసుకుని మురిసిపోతోంది. వాళ్ళమ్మకు అసలేమీ అర్థం గాక, అలా నిలబడి చూస్తోంది. అర్థమవగానే కన్నీళ్ళతో అమ్మగారి పాదాలు తాకి "అమ్మగారూ, మీరే మా దేవుడు. మీలాంటి వారుంటే మాకు లోటేముందమ్మా. మిమ్మల్ని భగవంతుడు చల్లగా చూస్తాడమ్మా" అంది.

"దణ్ణాలు చాల్లే రమణమ్మా. పనికి వేళవుతోంది పద. సాయంత్రం మంచి చామంతి పూలు తీసుకురా! పండుగ కదా! పిల్లలకు పూల జడలు వేస్తాను" అని ఇరవై రూపాయల నోటు ఆమె చేతిలో వుంచింది. "మల్లీ త్వరగా కొత్త బట్టలు వేసుకుని మాఇంటికి రా. అందరూ కలిసి ఆడుకుందురుగాని" అంటూ హడావిడిగా వెళ్ళిపోయింది. ఇపుడు మైథిలి మనస్సు తృప్తితో, ఆనందంతో నిండిపోయింది.

అప్పటినుండి ప్రతి సంక్రాంతి నాడు తమ వాడలో వున్న పేదపిల్లలను పిలిచి బహుమతులు, మిఠాయిలు ఇచ్చేది. తాను కూడా ఆ రోజు చిన్నారి మైథిలిగా మారి వారితో ఆడి, పాడి సంతోషంగా గడపడం అలవాటుగా మారింది. అంతే కాదు తన అవకాశం మేరకు, పేదపిల్లల అభివృద్ధికి తోడ్పడే సంస్థలను ప్రోత్స హించడం తన కర్తవ్యంగా భావించేది. ఓం తత్సత్.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# తెలివైనవాడు

- రాధిక నోరి

"ఏమండీ! నిద్ర పోతున్నారా?"
"లేదులే, ఏం కావాలి?"
"అత్తగారి ఉత్తరం గురించి ఏం ఆలోచించారు?"
"ఆలోచించేదేముంది? ఒకటి రెండు రోజుల్లో డబ్బు పంపిస్తాను".
'మీరు ఇలా డబ్బు పంపించినప్పుడల్లా ఆవిడ మీ చెల్లెలికోసం అదంతా ఖర్చు చేయటం అలవాటైపోయింది. అసలు పెళ్ళి అయి సంసారం చేసుకొంటున్న పిల్ల జీవితంలో ఈవిడ జోక్యం ఏమిటండీ? దాని కొరకు మనం మాటిమాటికీ ఇలా డబ్బు పంపడమేమిటి?"
"వద్దంటావా? సరేలే! నాకు నిద్ర వస్తోంది. ఇంక పడుకో!"
(స్వగతం): 'అమ్మయ్య, నిద్ర పోయింది. పెద్దది, మా అమ్మ ఏదో కాస్త డబ్బు అడిగితే దానికి ఇంత రాద్ధాంతమా? ఇన్ని అజలు, ఆరాలూనా? కోడలు బుద్ధి పోనిచ్చుకుంది కాదు. ఇప్పటికే ఆలస్యం అయింది. మర్చిపోకుండా కనీసం రేపన్నా చెక్కు పంపించాలి'.

"అబ్బబ్బ! పొద్దున్నే ఇల్లంతా ప్రతిధ్వనించేలాగా ఇంత పెద్ద sound తో ఈ భక్తి సంగీతం పెట్టావేమిటి?"
"చెంపలేసుకోండి. దైవ సంకీర్తనతో రోజు మొదలెడితే ఆ రోజంతా ఏ ఆటంకం లేకుండా పనులవుతాయి. త్వరగా రెడీ అయి వస్తే టిఫిను, కాఫీ సిద్ధం చేస్తాను."
"సరేలే, ఇదుగో, చిటికెలో రెడీ అవుతాను".
(స్వగతం): 'బయల్దేరిందండీ పెద్ద భక్తాగ్రేసర చక్రవర్తిణి. చస్తున్నాను రోజూ ఈ భజన పాటలు వినలేక. నేనేమన్నా రామదాసు, త్యాగరాజునా? అందుకే కారులో అన్నీ western music CD లే పెట్టుకున్నాను'
"ఇవాళ కూడా ఇడ్లీయేనా? ఈ వారంలో ఇది మూడోసారి నువ్వు ఇడ్లీ చేయటం. ఇడ్లీ అంటేనే విసుగు కలుగుతోంది నాకు".
"ఆ నూనె వస్తువులు ఆరోగ్యానికి మంచిది కాదని ఇడ్లీ చేసాను. అలా కోపం తెచ్చుకుంటారెందుకు? మీ ఆరోగ్యం గురించే కదా నా తాపత్రయం అంతా".
"సరేలే! ఇడ్లీలు బాగున్నాయి. ఇంకో రెండు వేయి".
"మీ కోసం decaff coffee కూడా special గా చేసాను. వుండండి, తీసుకొస్తాను"
(స్వగతం): ఈ చప్పిడి ఇడ్లీలు, ఆరోగ్యం కోసమైనా సరే, రోజూ తినలేక చస్తున్నాను. ఎంచక్కా అల్లం, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు బాగా దట్టించిన ఘాటైన పెసరట్టు తెప్పించుకోవాలి మధ్యాహ్నం హోటల్ నుంచి. అక్కడ కాఫీ కూడా చాలా బాగుంటుంది'.
"అదేమిటండీ జుట్టు అంత పెంచుకుంటున్నారు బూచిలాగా? అలా జులపాలు పెంచుకోవటానికి మీరేమన్నా కాలేజీ కుర్రాడి వయసులో వున్నాననుకుంటున్నారా?"
"అదేం కాదులే! కొంచెం బద్ధకించాను. ఇవాళో రేపో Hair cut కి వెళ్తాను".
(స్వగతం): 'నీ మొహం, నీకేం తెలుసు ఈ జుట్టులోని గుట్టు? నువ్వనే ఈ జులపాలు జలపాతాలలాగా వున్నాయని మా ఆఫీసులోని అమ్మాయిలంతా అంటున్నారు. పాపం, ఆ జలపాతాలలో స్నానాలు చేసే వాళ్ళ ఆనందాన్ని ఆపటం ఎందుకు? అదీగాక ఇంకొన్ని రోజులు ఇలాగే జుట్టు ఇంకొంచెం పెంచుకుంటే అప్పుడు ఇంక సినిమా హీరో లాగా వున్నానంటారు కాబోలు.'
హి....హి....హి....(నవ్వు)
"టై కట్టుకుంటే ఉరి వేసుకున్నట్లు నాకు ఊపిరి ఆడదని చెప్పాను కదా! మళ్ళీ ఇక్కడ ఈ టై పెట్టావెందుకు?"
"మీ పొజిషన్ లో వున్నవాళ్ళు చక్కగా టై కట్టుకుని దర్జాగా వుండాలి గానీ ఇలా సింపుల్ గా వుంటానంటారేమిటండీ? మీ తెల్ల షర్టుమీద ఈ ఎర్ర srtipes tie ఎంత బాగుందో చూడండి!"
"సరేలే! నాకు ఆఫీసుకి టైమవుతోంది. ఇంక వెళ్ళొస్తాను".
"మీ contacts clean చేసి టేబుల్ మీద పెట్టాను, చూసారా?"
"అబ్బ! ఆ contacts పెట్టుకుంటే నాకు కళ్ళు దురదలు పుట్టి అస్తమానూ ఒకటే నీళ్ళొస్తున్నాయి. కళ్ళు ఇంకా ఏమన్నా పాడవుతాయేమోనని భయంగా వుంది".
"భయం లేదు, ఏమీ లేదు. అందరూ పెట్టుకోవటంలా? అసలు ఆ వెధవ కళ్ళజోడు తీసేస్తే మీరు ఎంత చిన్నగా కనిపిస్తారో

తెలుసా? మీకంటే పెద్దవాళ్ళందరూ చిన్నగా కనిపించటానికి తాపత్రయపడుతోంటే మీరేమిటండీ వయసు దాచుకోవటం గురించి అంత అశ్రద్ధ చేస్తారు?"

"ఇప్పుడు నేను వయసు కొంచెం ఎక్కువ వున్నవాడిలాగా కనిపిస్తే ఏమిటట నష్టం?"

"మీకు అసలు నేను ఏది చెప్పినా వినాలని వుండదు. సరే! ఇవాళ సాయంత్రం కొంచెం పెందరాళే వస్తారా? సినిమాకి వెళ్దాము".

"సరేలే! తలుపేసుకో! నేను ఆఫీసుకి వెళ్తున్నాను".

(స్వగతం): 'అబ్బ! ఈ టై తీసేస్తే ఎంత రిలీఫ్ గా వుందో! కాస్త గాలి పీల్చుకోగల్గుతున్నాను. ఈ **contacts** కూడా తీసేసి కళ్ళజోడు పెట్టుకుంటే చాలా హాయిగా వుంది బాబూ! మొన్ననే కొత్తగా కొన్న ఈ **wilson racquet** తో ఇవాళ సాయంత్రం **Tennis game** ఎలాగైనా గెలవాలి. నాకెంతో ఇష్టమైన **Tennis** లోని ఆనందం ఆ చెత్త సినిమాలలో ఏం వుంది? పేర్లు వింటేనే చాలు, జన్మలో ఆ సినిమాల జోలికి వెళ్ళకూడదనిపిస్తుంది. 'బంగారు పిచ్చి మనసులు', 'వస్తావా చస్తావా', 'పెళ్ళి కుదిరింది పిచ్చి ముదిరింది', 'అబ్బడి వీపు అమ్మడి పోపు', 'ఇద్దరు ఢీ ముగ్గురు ఠా' – బాబోయ్! ఇవేం పేర్లు! ఇవేం సినిమాలు! వద్దు బాబోయ్ వద్దు'.

"ఏమిటండీ ఇంత ఆలస్యం చేసారు? తొందరగా వస్తే సినిమాకు వెళదాం అన్నాను కదా!"

"ఏం చేయను? వద్దామనే అనుకున్నాను. కానీ తీరా బయల్దేరే సమయానికి మా **boss** వచ్చి ఏదో పని అప్పచెప్పాడు. ఎలాగైనా సరే, ఇవాళే పూర్తి చేయాలన్నాడు. ఇంకేం చేయను? గబగబా ఆ పనంతా పూర్తి చేసేసరికి, ఇదుగో, ఈ వేళయ్యింది. దారిలో కనిపిస్తే నీ కోసం ఈ పూలు కొన్నాను, తీసుకో".

"అలాగా! పోనీలెండి. చెమట్లు కారుతూ అలసిపోయి వచ్చారు. త్వరగా స్నానం చేసి రండి. భోజనం వడ్డిస్తాను".

(స్వగతం): 'ఎంత **sincere** గా ఆఫీసు అయిన తర్వాత కూడా వుండి పనంతా ఎంత ధ్యాసగా చేస్తారో! ఇంత పని వత్తిడిలో కూడా నాకోసం పూలు తీసుకురావటం మర్చిపోలేదు. భగవంతుడా! నాకింత మంచి మొగుడిని ఇచ్చినందుకు నీకివే నా నమస్కారాలు. జన్మ జన్మలకీ ఇలాగే నా మాట జవదాటని మొగుడిని ఇవ్వు తండ్రీ!'


**This Page is Sponsored by**
**IMMEDIATE**
**CARE PSYCHIATRIC CENTER**

**What is ICPC?**

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

**SERVICES**

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054

*This page is sponsored by*

**COSMIC Stone & Tile Outlet**

***Warehouse Outlet – Factory Direct to You***

***Open Saturday 10 AM – 2 PM***

***475 Jersey Ave***

***New Brunswick, NJ 08901***

***Phone: 732-828-0100***

***Fax: 732-828-6162***

***E-mail: sales@stoneandtileoutlet.com***

***www.stoneandtileoutlet.com***

***Your one-stop shop for all of your floor & wall needs at warehouse outlet prices.***

***Granite – Marble – Porcelain – Slate – Ceramic – Onyx – Travertine – Tumbled Stones – Jerusalem Gold***

***Large inventory of slabs and tiles - 50,000 sq. ft. warehouse - 2000 sq. ft. showroom – hundreds of colors and styles***

### A Response to "I Thought Learning Telugu is Supposed to be Fun" published in Telugu Jyothi March-April 2007

First of all as a member of Telugu community I am very proud of the father. I am also very excited about the fact that he, being born and brought up here, cares enough to express his opinion on the topic "teaching our children Telugu".

I teach Telugu to children who are born here. Everyday I ask myself the same question "how important is teaching Telugu to our children." Are we anywhere close in coming up with a method of teaching that works for them? In some cases, parents want their children to attend Telugu school and learn the language even when the children are not showing interest. We should not force this on any child. But we should not to loose anyone out there who is interested in learning either. We can find out who would be interested in learning only by trying.

First let's see how Telugu community not only in continental US but even in India is looking at this issue.

My father who is a very well educated man used to discourage us using even few English words such as soup, towel, etc. In the next generation, when middle class Telugu people get together the conversation generally occurs only in English.

Here in US also even in so called Telugu cultural programs often audience is addressed in English. But when a youngster comes on the stage, the same group insists on him/her speaking in Telugu. We live in a confused world.

Teaching or not teaching Telugu to their children is the choice of the parents. There is no right or wrong choice. Yes, it is a part of our heritage and culture. Religion, traditions, language, food, and dress are major part of the culture.

But living in a country where language of the land is different, hanging on to your mother tongue and passing it on to the next generation is not an easy task. By the same token, there are so many bilinguals in this world, so learning another language should not be that difficult either.

In most cases teaching another language at home should be an individualized program that works for that particular child. Parents have to find a method that works for their child.

Now I am going try my best to respond to the issues raised in the article.

**Issue:** Trying to teach Telugu to your son and the challenges you are facing:

**Response:** (a) Given her background, it is natural for your wife to feel that she is fighting a loosing battle. She is trying to deal with it the best way she knows. (b) For you, just feeling bad about what your son is going through is not enough. You should make a sincere attempt in coming up with some kind of solution. Did you try to discuss this with your wife? Looks like you are also not against the idea of teaching Telugu. You need to figure out how you want to do it. (c) Did you talk to any of your peer group? They might have some useful tips for you. (d) And also as long as your son retains what he learned so far which I am sure he does, speaking everyday at home is not that important.

**Issue:** Your reaction to the proud parents who are bragging about their children's ability to speak fluently in Telugu.

**Response:** Don't take this very seriously. They are just being parents. Unlike my parents' and grandparents' time, these days family unit is very small and there is no extended family involvement in day-to-day life. This makes parents concentrate more on their children. Everything is about the children and their achievements.

**Issue:** Speaking in your mother tongue is not going to make you a better person.

**Response:** You are absolutely right...there are far more important things in life one should learn and practice.

**Issue:** Making learning fun.

**Response:** Not only Telugu, anything that you teach your child must and should be fun. It will be fun only when the teacher knows how to make it a fun. Teaching is an art that is very hard to master. I will say in most cases it's a skill you are born with.

What you can do is to show your son by example that you both are very proud of your language and culture. This works like magic. And also tell him that you are very proud of him for all the hard work he put in to in learning the language.

Talk to other parents that can give you some useful tips. Both of you sit down and figure out a way to make it interesting for your son. Even if your family passes that stage in life, still find out more information from every source you can think of. May be you can come up with a meaningful solution for this mind-boggling problem.

Once again I applaud your interest in this matter and in sharing your opinion. **-- Radha Kasinadhuni**

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
*Breath Tests for Ulcer Bacteria (H.Pylori)*
*Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy*

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

# కుంతీ విలాపము

'సాయిలక్ష్మి'

``మనస్సే ప్రధానము. మనస్సే అన్నిటికి మూలము. మన భూత, భవిష్యత్ కాలములను కూడా నిర్ణయిస్తుంది. మన మన మనస్సులోని వర్తమాన కోరికలు, వాని సంకల్ప, వికల్పములు, వానికి తగ్గ ఆలోచనలే కాలమునకు నాంది అవుతాయి. అనుకున్నది అనుకున్నట్లుగా సాధించినపుడు 'సెల్ఫ్ ప్రొఫెసీ' అని అంటాము. ఇది మంచికి చెడుకు వర్తిస్తుంది. (ఇందులో భగవంతుని ప్రమేయము లేదనుకుంటారా? ఉన్నది. ఆయన ఉన్నది మన మనసులోని కోరికలు తీర్చుకునేందుకు తోడ్పడటానికే.)

ఒక కోరికను అనుకుని దానిని సాధించుట కొరకు పాటుపడతాము. ఆ కోరికకు కాలము మనమే నిర్ణయిస్తాము. అంటే 'ఆ పని రేపు చేస్తాను, లేకపోతే ఒక రెండు నెలలో పూర్తిచేస్తాను. మన అబ్బాయిని ఇంజనీరు చేద్దాము. రిటైరు అయ్యాక యాత్రలు చేస్తాను అని ఇలా ప్రతి కోరికకు దానితగ్గ కాల నిర్ణయము మనమే చేస్తాము. ఎప్పుడైతే మన కోరికలు ఆపుచేసి మనస్సును స్తంభిస్తామో అపుడు కోరికా లేదు! దానికి తగ్గ ఆలోచనా లేదు. కాలము లేదు! మనస్సు స్తంభించటము సామాన్య మానవులకు లేదు. దానికి సాధన కావాలి.

మనస్సు కోరికలమయము. కాలమును నిర్ణయిస్తుంది. వర్తమానము భూత కాలముగా మారుతూ, దాని మీద ఆధారపడి, భవిష్యత్కాలమునకు నాంది అయి తిరిగి వర్తమానానికి మారుతూ ఉంటుంది. మ హాభారతములో కుంతిదేవి సూర్యుని ప్రార్థించి మహా పరాక్రమంతుడు, తేజోవంతుడైన కుమారుని కావాలని కర్ణుడిని కన్నది. ఆ కర్ణుడే ఎన్నో సంవత్సరముల తరువాత భారతములో ముఖ్యపాత్ర వహించాడు. ఆమె కాలమును నిర్ణయించింది. అలాగే.... ఇంకా ఏమో చెబుతున్నారు గురువుగారు. కానీ అక్కడే కూర్చున్న కుముద గారికి మాగన్నుగా నిద్రపట్టింది. ఆమె కనులు తెరిచేటప్పటికి ...మన పిల్లలతో 'నువ్వు డాక్టరు కావాలి, ఇంజనీరు కావాలి' అని వాళ్ళతో అంటూ ఉంటాము. అప్పుడు వాళ్ళ ఆలోచనలు, కోరికలు వాటి చుట్టు ఉండి దానికోసము పాటుపడతారు. పరోక్షంగా మనము కారణము అవుతాము. ఒకోసారి వాళ్ళకి మనము 'నీకు చదువు రాదురా. ఎందుకూ పనికి రాకుండా పోతావురా! అన్నయ్యల్లా, అక్కయ్యల్లా తెలివితేటలు లేవురా! అని విపరీతమైన భావాలు, కోరికలు కూడా మనమే వాళ్ళకి నేర్పించి వాళ్ళ ఆలోచనలకు కాలనిర్ణయానికి పునాది వేస్తాము. మనము సరదాకి అన్నా అది వారి స్వభావ రీత్యా వారు తీసుకుంటారు. అంతరాంతరాలలో అది దాగి కావలసినప్పుడు పైకి వస్తుంది. మన సంసారములో, మన చుట్టుపక్కల వారిలో కూడా మనకు తెలిసి, తెలియక ఆలోచనలు కలిగించి కాల నిర్ణయము జరిగి పోతూంటుంది. 'బుద్ధి కర్మాను సారిణి 'అని అందుకే అంటారు. చేసే కర్మ బట్టి కోరికలు, ఆలోచనలు. మిగతా విషయాలు వచ్చేవారము మాట్లాడదాము అన్న ప్రసంగము ముగిసింది. ఆ తరువాత అందరితో పాటు ప్రసాదము పుచ్చుకొని ఇంటికి దారి తీసింది కుముద.

కుముద ఇంటికి చేరి పట్టు చీర మార్చుకుని కాఫీ తాగుతూ 'మంచి లెక్చరు వినలేక పోయాను. అయినా అందులో చెప్పినది నిజములాగానే ఉంది. తన కొచ్చే ప్రతి కోరికకు తను కాలము నిర్ణయిస్తుంది. అవి అలాగే జరుగుతుంటాయి కూడా. పిల్లల విషయాల గురించి చెప్పినది నిజమే. చిన్నకొడుకు, 'యజ్ఞ' పనికిరానివాడుగానే తయారయ్యాడు. తన అనారోగ్యము, ఆయన నిర్లక్ష్య ధోరణి, పెద్దపిల్లలతో పోల్చడము మొదలగు వాటితో వాడు తమకు అందకుండానే ఉన్నాడు. వాడు ఎప్పుడు ఏంచేస్తాడో ఎవరికి తెలియదు. పెద్దవాడు 'ప్రజ్ఞ' మాత్రము తమ పోరుతో చదివినది ఇంజనీరు అయినా ఇప్పుడు బిసినెస్ చేసుకుంటున్నాడు. ఎప్పుడు లావాదేవిలు, డబ్బులెక్కలు. వాడిని చిన్నప్పట్నించి 'వెధవకు డబ్బు లెక్కలు. వ్యాపారంలో తప్పితే' ఎందుకు పనికిరాడని తిడుతూ, చదువులో తెలివితేటలున్నాయని పొగుడుతూనే ఉండేవారు. అది కూడా ప్రసంగములో చెప్పినట్లే జరిగినట్లుంది. అని ఆలోచిస్తూంటే పనిమనిషి వచ్చింది. అది వస్తూనే 'సుగంధి' ఏదమ్మా! గలగలా మాట్లాడుతుంది. ఏమర్థం కాదమ్మా!' అని సంతోషంగా అంది. 'మనోజ్ఞ'తో వెళ్ళింది. ఇంకాసేపట్లో వస్తారు. గబగబా వంటచెయ్యి' అని అన్నారు కుముద.

రెండవ అమ్మాయి 'మనోజ్ఞ' డాక్టరు. డాక్టరును పెళ్ళిచేసుకొని అమెరికా లో స్థిరపడింది. పోయిన వారము ఇండియా వచ్చింది మనుమరాలు 'సుగంధి' తో.

ఇంతలో కుముద భర్త సుబ్రమణ్యం 'కుముదా! కుముదా' అంటూ హడావుడిగా బయట నుంచి పిలుస్తూ వచ్చారు. కుముద, వంట మనిషి ఇద్దరూ వంటింట్లోంచి బయటికి వచ్చారు. కుముదను చూస్తూనే' మన రసజ్ఞ ను హాస్పిటల్ లో చేర్పించారుట. నొప్పులు వస్తున్నాయిట. ``అని అన్నారు. 'ఏమిటి! మన కుంతికే' అని అప్రయత్నంగా అన్నది. సుబ్రమణ్యంగారు చురుగ్గా చూస్తూ 'అల్లుడు ఫోను చేశాడు. తొందరగా కదులు' అని అన్నారు. ఎన్నో ప్రశ్నలు కుముదలో ఉదయించినా తను అన్నదానికి భయపడి తొందరగా వంటావిడకు పనులు పురమాయించి బయలుదేరింది.

ఆటో హాస్పిటల్ చేరేవరకు ఏమీ మాట్లాడలేదు కుముద. 'రసజ్ఞ కు పెళ్ళి అయి నాలుగు నెలలేగా అయింది. ఇప్పుడు ఏడవ నెల రాకుండానే నొప్పులొస్తున్నాయా? కల్ల నొప్పులయి ఉంటాయి. అమెరికా అబ్బాయి అయితే మాత్రం జాగత్తగా ఉండకుండా ఉండి, ఇప్పుడు నెత్తికి తెచ్చుకుంది. పైగా తూ,తూ పెళ్ళి. ఆదరాబాదరాగా అతనితో ఇండియా వచ్చి పెళ్లి చేయమని కూర్చుంటే ఏం చెయ్యాలి. వెనక్కి పొండి అమెరికాకి. అక్కడే ఏడవండి ఆ పురుడేదో అంటే వింటేనా? కాలం కలసిరాక మళ్ళీ అమెరికాకు వెళ్ళలేదు. ఏ విషయం అడిగినా 'తరువాత చెపుతాం' అని దాటవేస్తున్నారు.' అని మొగుడుకు చెబుదామని అనుకుంది కానీ ఆయన పిల్లలు తప్పు చేస్తే అది భార్యదే తప్పనే వారితో చెప్పి ఏం ప్రయోజనం అని నోరు మూసుకుంది. తనే సరదాకు కుంతి అని పిలుస్తుంది. కన్యగా కనటానికి సిద్ధమైందని.' ఇలా అలోచిస్తుండగా కుముదకు గురువుగారి కుంతి గురించిన ఉదాహరణ గుర్తుకు వచ్చింది. 'పరాక్రమవంతుడు, తేజోవంతుడి' ని కంటుందేమో అని అనుకుంది కుముద. తన ఆలోచనకి తనే నవ్వుకుంది. ఇంతలో హాస్పిటల్ దగ్గర ఆగింది ఆటో.

అల్లుడు బిక్క మొహం వేసుకొని 'రసజ్ఞను ఎమర్జన్సి యూనిట్ కు తీసుకొని వెళ్ళారు. డాక్టర్లు ఏమీ చెప్పటంలేదు.' అని అన్నాడు. 'డాక్టర్లు ఉన్నది ప్రాణాలను కాపాడటానికే కదా ! ఏం భయపడక. అంతా బాగానే ఉంటుంద'ని అల్లుడితో గంభీరంగా చెప్పారు సుబ్రమణ్యంగారు.

కానీ కుముదకు, ఆయనకు తెలుసు తామిద్దరూ ఎంత భయపడుతున్నారో కూతురి గురించి. 'రసజ్ఞ అణుకువైన పిల్ల. నాకెంతో తోడుగా ఉండేది. నా ఆరోగ్యం గురించి ఎంత బాధ పడేదో. ఏంతో సహాయంగా ఉండేది. ఎప్పుడూ చిర్రున చీది కూడా ఎరుగదు. ఎందుకొచ్చిందో ఇలా? చదువులో అంత శ్రద్ధ

చూపకపోయినా డ్రాయింగు, పెయింటింగు కాకుండా స్కూలు నాటకాలలో చిన్నప్పట్నించి పాల్గొంటుండేది. ఎన్నోసార్లు కుంతి పాత్ర కూడా వేసింది. ఆ పాత్రలో లీనమయిపోయేది' అన్నది కుముద భర్తతో. ఇంతలో డాక్టరు వచ్చి 'సుఖప్రసవం అయింది. కానీ పిల్లవాడిని, తల్లి ని కొన్ని గంటల తరువాత చూడాలి. పిల్లవాడిది సీరియస్ కండిషన్. ఏం చెప్పలేం' అని లోపలికి వెళ్ళిపోయాడు. ' కొద్ది సేపటి తరువాత పిల్లవాడిని గాజు కిటికిలో నుండి చూపించారు. ప్రిమెచ్యూర్ బేబి. ఓ చిన్న కోతి రూపం. ఆక్సిజన్, ఇంకాఎన్నో గొట్టాలతో ఇన్క్యుబేటర్లో ఉన్నాడు. డాక్టరు 'బేబికి లోపల అవయవాలు సరిగా పెరగ లేదు. మెదడు మధ్యలో చాలా రక్తం ఉంది. బతకటము కష్టము. బతికినా ఒక వెజిటబుల్ లా మంచం మీదఉంటాడు. కదలలేడు, మెదలలేడు బతికినంత కాలము.' అని అన్నాడు. 'ఇలాటి వాళ్ళకి సేవ చేసినా వాళ్ళు బాధపడుతూనే ఉంటారా? అంటే ...' అని నసిగాడు అల్లుడు. 'అవును. చాల బాధ. వాళ్ళకే కాదు. చుట్టుపక్కల వాళ్ళకి కూడా. ఇరవై నాలుగు గంటలు సేవకు చాలవు. ఎంతమంది చేసినా డాక్టర్ల చుట్టూ, హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ డబ్బు ఖర్చుపెట్టాలసిన అవసరం ఉండొచ్చు.' అందరూ ఎంచెయ్యాలో తెలియక ఏడుపు మొఖాలతో చూస్తూన్నప్పుడు, 'డాక్టరుగా నేను చెప్పాలి ఒక విషయము. ప్రస్తుతము ఆక్సిజన్తో బతికిస్తున్నాము. ఎంతకాలము ఇలా ఉండాలో తెలియదు. అటువంటి వారి విముక్తి కోసము ఆక్సిజన్ తీసెయ్యటమే. మీకు ఇష్టమైతే ఆ పని చేస్తారు హాస్పిటల్ వారు. దానికి నాలుగు రోజులు టైముంది. ఆలోచించుకొని చెప్పండి' అని వడివడిగా వెళ్ళిపోయాడు.

సుబ్రమణ్యంగారు అల్లుడి భుజంమీద చేయివేసి నెమ్మదిగా బయటకు తీసికొని వెళ్ళారు. కుముద అక్కడే కూలబడింది. డాక్టరు చెప్పింది సబబుగానే తోచింది. 'ఒక సరిగా పెరుగని ప్రాణిని ఈ లోకంలోకి తెచ్చి బాధపెట్టాలా? పెరుగుదలలో లోపం ఉండబట్టే ఆ ప్రాణి ముందే బయటకి వచ్చింది. ప్రకృతి దాన్ని తోసి వేసింది. బతకటానికి వీలులేకుండా. కానీ వైద్యవిద్య మనిషి ప్రాణాలను తన చెప్పుచేతల్లోకి తీసికొచ్చేంత ఎదిగింది. కానీ చివరికి కర్మ సిద్ధాంతంలోకి దిగి 'ఎవరి కర్మ ఎలా ఉంటుందో' తెలియదని వదిలేశారు. ఇటువంటి పరిస్థితికి ఎవరు బాధ్యులు? తల్లా, తండ్రా, పిల్లవాడా, ఆ తల్లిదండ్రులను కన్నవారా, ఆ ప్రాణిని బయటికి రావటానికి తోడ్పడిన డాక్టరా, లేక దేముడా? కర్ణుడి చావుకు ఆరుగురు బాధ్యులుట. అంటే తమందరూ ఇప్పుడు నిర్ణయించాలా? ....అని తనలో తను కుమిలి పోయింది కుముద.

నాలుగు రోజులు నరకయాతన, గుండె కోత, పాపపుణ్యాల బేరీజు, ఏడుపులు, వాదనలు. ఆ తరువాత జరగాలసినదంతా జరిగి పోయింది. అంతా అయ్యాక రసజ్ఞ 'అమ్మా! ఘంటసాల పాడిన 'కుంతీ విలాపము' లో కుంతిగా నేను యాక్ట్ చెయ్యకుండా ఉండాలిసింది అమ్మా! అప్పటినుండి నాకు మనసులో పెద్దయ్యాక పుట్టే నా కొడుకు మీద ఆశ వదిలేసుకోవాలేమో అని అనిపించేదమ్మా! ' అని బావురుమని ఏడిచింది.

కుముదకు గుండెల్లో గునపాలు గుచ్చినట్లనిపించింది. తనకు తెలియకుండానే తన కూతురిలో చిన్నతనములోనే ఆలోచనలు రేకెత్తించింది. ప్రసంగములోని మాటలు ఎంత నిజం. చివరకు అయింది 'కుంతీ విలాపమే'!

(మనస్సు లోని సంకల్పము కాలనిర్ణయానికి ప్రధానమన్నది ఒక కోణమైతే ఆదే సంకల్పము అనుమానముతో కలసి అధైర్యము, అసహనములతో వికల్పముగా ఇంకో కోణము అవుతుంది. దైవికంగా కానీ యాదృఛ్ఛికంగా కానీ జరిగే అకాలమరణములు, సంఘటనలు కూడా మరో కోణం కావచ్చు.)

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

## నేరేడు చెట్టు

ప్రతి రోజూ మా ఇంటిముందు
నేరేడు  చెట్టు మీద పిట్టలు
తమ సంగీత వాయిద్యాలను
శృతి చేయటం మొదలెడతాయి
ఏ వాయులీన తరంగాలకో
ఏ వీణాతంత్రుల కదలికలకో
ఏ మృదంగధ్వనుల మేలుకొలుపుకో
ఆకాశం నిద్రలోంచి కనులు విప్పుతుంది.
లేత ఎరుపు బద్ధకాన్ని కప్పుకుని ఉదయం
మా ఇంటి ముందు ఏటవాలుగా వాలుతుంది.
పిట్టలు తమవాయిద్యాలను పక్కకు పెట్టి
చెదిరిన స్వప్నం లా  ఎక్కడికో రివ్వున ఎగిరి పోతాయి.
నేను సంగీతాన్ని మాధుర్యాన్ని సౌందర్యాన్ని
నేరేడు కొమ్మలకు వేలాడదీసి
ఏ రంగు రాగం లేని దినచర్య లోకి అడుగు పెడతాను.

పగలు గడచి సాయంత్ర మయ్యాక
పిట్టలు కువకువలాడుతూ తిరిగి
నేరేడు చెట్టు మీద వాలతాయి
పగలంతా పేరుకున్న యాంత్రికత పొరల క్రింద
పడి ఉన్న  సారంగిని తీసి రాత్రంతా
నేను పాటల పుష్పాలను పూయిస్తూ ఉంటాను.
ఆకాశం నా పాటలకోసం నక్షత్రాలతో సహా
నా ముంగిట్లో వాలుతుంది.
నేరేడు చెట్టు నన్నే గమనిస్తూ
మాగన్నుగా నిద్రలోకి జారుకుంటుంది.

\- వైదేహీ శశిధర్

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

## ఆరోజులు నీవెలాగ మరచి పోగలవు!

ఆరోజులు నీవెలాగ మరచి పోగలవు
చేప పొలుసుల లాంటి మబ్బు తునకల
మాటుగా
జాలువారే వెన్నెల సెలయేరులు
నీ మానస సరోవరాన వికసించిన
కలల తెల్ల కలువలని డోలాయమానం
చేసిన వేళలు
ఆరోజులు నీవెలాగ మరచి పోగలవు!

చెట్ల చిటారు కొమ్మలలో నిదురించే
నున్నని కుల కపోలాల ముద్దిడే
ప్రాత:కాలపు పిల్లతెమ్మెర
యవ్వన ప్రాంగణం లో అడుగిడిన
నీ ముంగురులు సవరించిన రోజులు
ఆరోజులు నీవెలాగ మరచి పోగలవు!

ఉవ్వెత్తున ఎగసే కెరటమై
రివ్వున దూసుకెళ్ళే బాణమై
శయ పరవశమైన మనసు
ఇంద్రధనుస్సు పై ప్రాణత్యాగం
చేయగలిగే
ఆరోజులు నీవెలాగ మరచి పోగలవు!

- si. es. raav

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# నా ఎల్లి

సూడాల సూడాల నల్లనీ నా ఎల్లి
నిగనిగలు సూడాల, సూడాల
నా ఎల్లి అందాలు సూసి సూసీ
నన్ను నేనే మరవాల
పుచ్చపూవంటి యెన్నెట్లో
పగలబడి నవ్విన నా ఎల్లి
పళ్ళన్ని చూపి మంచి ముత్యాలె
సిగ్గుబడి మాసి పోయేను రంగు
సూడాల సూడాల ....
నీలాటి రేవులోన
నీటికడవ ముంచి
ఏటవాలుగ వంగిన
నా ఎల్లి కోలకల్లు చూసి
సెర్వులోని కొరమీనులే
కుళ్ళుకున్నాయి
కడవ నెత్తిన బెట్టి
కులుకుతూ నడిసే
నా ఎల్లి కులుకులకే
పుడమి తల్లి పులకించిపోనాది
పైరుగాలి యీల యేసి పాడింది
సూడాల సూడాల ....
కూలి నాలి జేసి
కట్టానబడి
కొంప జేరిన నాకు
యేడినీటి తానమాడించి
అలుపంత మరిపించి
చలువ జేసిన గుడ్డలు
చక్కంగ కట్టబెట్టి
సంబరపడు నా ఎల్లి
సాటిలేదని పిత్తాది
సూడాల సూడాల ....
కంచాన యేడి యేడి బువ్వెట్టి
కమ్మని కబుర్లతో
కడుపార కొసరి కొసరి
తినిపించు నా ఎల్లి
కన్నమ్మగ అనిపిత్తాది
సూడాల సూడాల ....
మల్లెపందిరి కాడ
పూలు కోసేటి ఎల్లి
వగరూ పొగరూ జూసి
మల్లెపూవులే తెల్లబోయేయి
సూడాల సూడాల ....
రెక్కడితేగాని
డొక్కాడనీ నేను
దిగాలు పడుంటె .
దీటైన లోసనల
దయిర్యాలు సెప్పి
నా దిక్కు తానైంది
సూడాల సూడాల ....
పొద్దు పొడిసేటి ఏల
బద్దకంగ నిద్దర్లెగిసి
ముద్దు ముద్దుగ
గునిసే నా ఎల్లి
ముద్దమందారమనిపిస్తాది
సల్లనీ ఎన్నెట్లో
తెల్లనీ పక్క మీన
నల్లనీ నా ఎల్లి
నిగనిగా మెరిసింది
సూడాల సూడాల ....
మువ్వలపట్టాలతో
ముచ్చటగా నడిసే నా ఎల్లి
వగరైన పొగరుతో
పొంగి పొరలే పేమ
గుండెల్ల నింపింది
సూడాల సూడాల ....
పచ్చపూవంటి యెన్నెట్లో
మంచాన పరుండి
పల్లికిలించుచు
మత్తు మత్తుగా పిలిసే నా ఎల్లి
సరసాలతో
రంబ సరసాలే తీసికట్టు
సూడాల సూడాల ....
అందాల ఎల్లి, నేను
ఒక్కటై సరసాల వూసుల
సరదాల తేలేటి ఏల
ఆకాసాన సెందురూడే
అబ్బుర పడి సూడ
అందాల సుక్కలన్ని
యీసు పడ్డాయి
ఏడు రంగుల హరివిల్లే
రంగు మాసింది
సూడాల సూడాల ....
అందాల నా ఎల్లి
ఎప్పుడూ నాతోడుంటే
యింకెందుకు నాకీ
బంగారు భాగ్యాలు
మనిమానిక్యాలు
ధనాలు ధాన్యాలు
ఎన్నెన్ని జనమాలకేన
ఎల్లే నాసేనం
ఎల్లే నా బాగ్గెం
ఎల్లే నాసొర్గం
సూడాల సూడాల ....

ఎల్లి లేని నేను
సెరువు లోంచి తీసిన చేపను

— భమిడిపాటి కామేశ్వరి

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

---

## DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

# కప్పలు

కూర్పు: కామేశ్వర పావన రాం

ఈమధ్య వారపత్రిక [1] లోనూ, మాస పత్రిక [2] లోనూ రంగు రంగుల కప్పల బొమ్మలు ప్రకటిత మయ్యాయి. 'గాడిద పిల్ల కోమలమ'ని సామెత. రంగుల్లో రమణీయంగా ఉన్నాయి. 'ఎందుకు వేశారయ్యా' అంటే, ఈ జాతులన్నీ భూతలంనుండి అదృశ్యమై పోతున్నాయట! వాతావరణం కలుషితం కావడమే కారణమన్నారు. 'పుడమి తల్లికి పురిటి నెప్పులని' సరిపెట్టుకుందా మనుకుంటే - అల్లా కాదట! ఇది తీక్షణమయిన రుగ్మతకి సూచన అని అన్నారు. సృష్టిలో ఇన్ని జీవరాసులుండగా కాలుష్యానికి కప్పలు సాక్షులు కావడం వింతే మరి! కప్పలు ఉభయ చరాలు. అనాదిగా 350 మిలియన్ల సంవత్సరాలుగా భూతలం మీద మసలుతున్న జీవులు.

'ఎప్పుడు సంపద కలిగిన
నప్పుడె బంధువులు వత్తురదిఎట్లన్నన్
దెప్పలుగ చెరువు నిండిన
కప్పలు పదివేలు చేరు.....'

అనే పద్యం సుమతు లందరికీ నోటికొచ్చిన కందం. కప్పల చెఱువుకీ, సంపదలకీ సాపేక్షత.

భారతంలో లేనిది ఎక్కడా ఉండదంటారు. 'యన్నే హాస్తినతత్ క్వచిత్ అని కదా సూక్తి. ఎఱ్ఱన పూరించిన అరణ్య పర్వంలో కప్పల ప్రస్తావన ఉపాఖ్యానమే ఉంది. ఐతే ఈ కప్పలు మానవాకారాల్లో చిత్రించబడ్డాయి. 'సుశోభన' కప్పల రాజుగారి కూతురు.

మానవాకారంలో వనంలో ఒంటరిగా తిరుగుతూ వుంటుంది. ఆదేశపు రాజుగారు పరీక్షిత్తు వేటాడి, అలసిపోయి అడవిలో ఒంటరిగా సంచరిస్తూన్న రాకుమారిని చూస్తాడు. ఇలాంటి 'ఒంటరి పలకరింతలు' నాడూ, నేడూ కూడా ఆవశ్యకాలే.

ఉ: ఎవ్వరిదాన వంబుజదళేక్షణ! యేకత మిట్టులేలనీ
వివ్వన భూమియందు జరియించెదు? నావుడుతండ్రి పంపునం
దివ్వన భూమియందు చరియించెద సద్వరుకోరి; కన్య నే
నెవ్వరిదాన గావలయు నేర్పడ చెప్పుము రాజనందనా!

తర్వాత ఎందరి కవులకో ఒజ్జబంతి ఐయింది. మచ్చుకి మను చరిత్రలో ప్రవరాక్షుడి 'ఒంటరి పల్కరింత' ప్రఖ్యాత పద్యం. "ఎవ్వతె వీవు భీత హరిణేక్షణ! యొంటి చరించె దోట లే కివ్వనభూమి....." పై పలకరింతకి భావానుసరణే! [2] ఈరెంటినీ, తులనాత్మకంగా పరిశీలించి [3] ఎఱ్ఱనగారి పద్యంలో ప్రశ్న సమాధానం రెండూ ఉన్నాయని; ప్రశ్న 'ఆకాంక్షముప్పెరిగొని' వేసినదనిన్నీ చెప్తూ ఎఱ్ఱన రసమధుర రమణీయోక్తి వైచిత్రికి - ఈ పద్యం రత్నరాజం అన్నారు. చివరి రెండు పాదాల్లోనూ ఉన్న ఈ ఉక్తి వైచిత్రి భేక నాయికది అవడం గమనార్హం.

పరీక్షిత్తు ముగ్ధుడై తన వలపు తెలియజేసి, వివాహం చెసుకుంటాడు. ఐతే సుశోభన ఒక నిబంధన పెడుతుంది. 'తనని జలక్రీడలకి పిలువరాదని'.

చ: అతులిత పుష్ప పల్లవ ఫలాన్విత భూరుహభూరి వల్లరీ
వితతము జారుకైరవ నవీన సరోరుహ షండ మండలా
యత సరసీ మనోహరము నైన పురోపవనంబునన్ సము
న్నత విభవుండు వాసభవనంబు లొనర్పగపంచి యిమ్ములన్

ఉద్యానవనంలో క్రీడించడానికి అనువైన భవనాలు నిర్మించారు. సుశోభన, పరీక్షిత్తులు శరదృతు శోభల్ని పరికిస్తూ విహరించారు.

ఇల్లాఉండగా, ఒక రోజున పరీక్షిన్మహారాజు చెమటచే తడిసి, మనోహరమైన కొలనులో దేహక్షాళనం చేసికొని, ప్రియురాలిని రమ్మని ఆహ్వానించాడు.

సుశోభన నవ్వుతూ కొలనులోకి జొచ్చి, మాయమయి పోయింది.

రాజు కొలనంతా గాలించాడు. ఎక్కడా దేవి కనిపించలేదు. కాని అనేక మండూకాలు కనిపించాయి. ఆకప్పలే తన ప్రియురాల్ని కడుపున పెట్టుకున్నాయని

'పుడమింగల కప్పలనెల్ల పొడవు అడగించునది' అని భటుల నాజ్ఞా పించాడు.

ఇది కప్పల ప్రసక్తి కనుక ఎఱ్ఱనగారి మరో కప్పల చంపకం

చ: కొలకుల వాగులన్ నదుల గ్రోవుల బావుల నిర్ఝరంబులం
గలయగ రోసిరోసి వడి కప్పల గుప్పలుగా వధించు చో
నలుగుల మందు భేక నివహంబు గనుంగొని
భేకనాయకుం
డలఘు తపస్విరూపమున నా నృపుపాలికి వచ్చి యిట్లనున్



Make every moment precious.
SONA
JEWELERS
GIA
TACORI
6, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

కప్పలరాజు ముని రూపంలో వచ్చి, మాయమైన వనిత తన కూతురని, ఎందరినో ఇదివరలో మోసగించిందని చెప్పి, ఆమెని రప్పించి రాజు చేతుల్లో పెట్టి, సుఖంగా కాపరం చేసుకోమని చెప్పి వెళ్ళిపోతాడు. కప్పలప్రస్థావన అనుశాసనిక పర్వంలో కూడా వుంది.

పాండురంగ మహత్యం పంచకావ్యాలలో ఒకటని పరిగణింప బడుతోంది. ఇందులో పంచమాశ్వాసంలో అయుత నియుతోపఖ్యానం శిఖరాయమానం. వీరిద్దరు అగస్త్యమహర్షి శిష్యులు బ్రహ్మచర్యం నుండి వానప్రస్థం వరకూ క్రమ పద్ధతిలో అనుభవ పరిణత [4] అవసరమనీ, కప్పదాట్లు కూడదనీ ఈ ఉపాఖ్యాన సందేశం.

వాధూల మహర్షి తన తపోభంగానికి కారకుడని- అయుతుణ్ణి "కప్పవైపో" అని శపిస్తాడు. "తన తప్పు కాదు, తన సంరక్షణలో ఉన్న ధేనువు చేసిన అఘాయిత్యం" అని కాళ్ళా వేళ్ళా పడగా, మహర్షి శాపవిమోచన -

దర్దురాంగనయందు సంతాన సిద్ధి
నీకు నగు కొంత కాలంబు నిర్గమింప
..........................................................శాప
మోక్ష సంప్రాప్తియును గల్గునాక్షణంబు.

శాపం, శాప విముక్తి కూడా కప్పల పరంగానే ఆదేశింప బడడం విశేషం. కప్పగా మారినా అయుతుని మనఃప్రవృత్తి భక్తిగానే కొనసాగింది. దినచర్య తాపసి మార్గాన నడిచింది. [4]

అయుతుడు 'ఠపీ'మని కప్పగా మారిపోలేదు. మానవ శరీరం నుండి భేక శరీరానికి మార్పు చెందడానికి ముందు మనఃప్రవృత్తి పరిణామము వర్ణింపబడింది. చూడండి:

శా: నీర ప్రాంగణ కర్కటీ బిలములన్ నిద్రింప మృత్స్నామయా
హారంబున్ గబళింప, పెల్లఱు, నట్టట్టున్ బ్లుతంబుల్ గొనన్
దూరాయాస్యదహీంద్రభీతి హతి గొందుల్ దూఱ కోరున్ మదిన్
సారాపేత మనోబలంబగు భవిష్యద్భేక ముత్యేకమై

'భావన వలన రేఖ మార్చుకొనవచ్చును' అన్నది యోగశాస్త్ర రహస్యము [5] శాప పరిణామాన్ని రేఖల (డి.ఎన్.ఏ.) విడివడి, కలవడిగా ఊహించు కోవాలేమో! లేక పరిణామదాట్లో (Quantum leaps) అనుకోవాలా?

'కప్పల తక్కెడ' సంభాషణల్లో దొర్లుతూ ఉంటుంది. "కుప్పిగంతులు" అటుంటాం! ఇది కప్పగంతుల లోంచి వచ్చిందే! "కప్పగంతుల" ఇంటిపేరు ఉంది. కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారిని "ఆంధ్రబిల్హణులు" అనేవారట.

ఆత్రేయగారి 'కప్పలు' నాటకం జనాదరణ పొందింది.

రామకృష్ణుడు కప్పల్ని ఎన్ని రకాలగా సంబోధించారో క్రిష్ణమాచారిగారు [6] సంకలించారు చూడండి.

తరుణ దంతావళము
మండూక సార్వభౌముడు
సలిల జంతు లలామము
వర్షా భూవిభుండు
వర్ష పెశునంబు
దర్దుర పట్టభద్రుడు
శాలూర చక్రవర్తి

**పాదసూచిక:**

1. 'టైం' వీక్లీ, ఏప్రిల్ ౩, ౨౦౦౬, పుట ౪౦.
2. నేషనల్ జియోగ్రాఫిక్, జనవరి ౨౦౦౬, పీపుల్, ప్లేసెస్.
3. తిరుపతి దేవస్థానం ప్రచురణ, ౨౦౦౩
   అరణ్యపర్వం - రెండవభాగం, పీఠిక, పుట ౩౦.
   జి.వి.సుబ్రహ్మణ్యం.
4. వ్యాస గౌతమి, అజో విభో ప్రచురణ ; బేతవోలు రామబ్రహ్మం, ౨౦౦౪, పుట ౧౮౮.
5. ఆంధ్ర సాహిత్య చరిత్ర, పింగళి లక్ష్మీకాంతం, ౧౯౯౪, విశాలాంధ్ర, పుట ౧౭౨.
6. తెనాలి రామకృష్ణుని కావ్య పరిశీలనము, ఎక్కిరాల కృష్ణమాచార్య, ౧౯౯౬, ఆంధ్ర విశ్వకళాపరిషత్.



# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**
**Emergencies seen promptly**
Convenient Hours
Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS® Travel Services Representative

# Shanthi Travel, Inc.

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

**SATYAM SRIKONDA, PRESIDENT**

Authorized ticket agent for all major airlines to India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office - part of American Express Travel Network of 1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available for booking tours and cruises for American Express cardholders. Experiences travel counselors to plan, assist and help for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time